# గగన్‌యాన్, శుక్రయాన్ విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం..

ఢిల్లీ: భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థకు కేంద్రం శుభవార్త చెప్పింది. ఇస్రో పంపిన ప్రతిపాదలకు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. చంద్రయాన్-4 మిషన్, గగన్‌యాన్, వీనస్ ఆర్బిటర్ మిషన్, ఎన్‌జీఎల్‌వీ వాహకనౌక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులకు నిధులు సైతం కేటాయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. కేబినెట్ చంద్రయాన్-4 మిషన్‌కు ఆమోదం తెలిపిందని చెప్పారు. ఈ ప్రాజెక్టులు చంద్రుడి నుంచి రాళ్లు, మట్టిని భూమిపైకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ఇస్రో 2026 నాటికి చేపట్టాలని భావిస్తున్నది. రెండు దశల్లో చంద్రయాన్-4 మిషన్‌ను నిర్వహిస్తుంది. రెండుదశల్లో భాగాలను నింగిలోకి పంపి.. ఆ తర్వాత స్పేస్‌లోనే కనెక్ట్ చేయనున్నారు. ల్యాండర్‌ను ఇస్రో నిర్మిస్తుండగా.. రోవర్‌ను జపాన్‌లో సిద్ధం చేస్తున్నారు. మిషన్‌లో భాగంగా చంద్రుడిపై మట్టి నమూనాలను సేకరించి.. తిరిగి భూమిపైకి చేరుకుంటుంది. ప్రాజెక్టు విజయవంతమైతే అంతరిక్షంలోనే స్పేస్ షటిల్‌ను రూపొందించిన దేశంగా భారత్ చరిత్ర లిఖించనున్నది. ఇక భారత్ గగన్ యాన్ ప్రాజెక్టును సైతం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నది. ఇందులో భాగంగా వ్యోమగాములను నింగిలోకి పంపేందుకు ప్లాన్ చేస్తున్నది. ఇందు కోసం వ్యోమగాములను సైతం ఎంపిక చేసిన శిక్షణ ఇస్తున్న విషయం తెలిసిందే. దాంతో పాటు వీనస్ ఆర్బిటర్ మిషన్‌కు సైతం కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భూమికి దగ్గరలో ఉన్న వీనస్‌పై అధ్యయనం చేయనున్నది. ఇందులో వీనస్ వాతావరణంపై పరిశోధనలు జరుపనున్నది. అలాగే, తర్వాతి తరం లాంచ్ వెహికల్‌కు సైతం కేబినెట్ ఆమోదం తెలిపింది. తక్కువ భూకక్ష్యలో 30 టన్నుల పేలోడ్‌ను ప్రవేశపెట్టడం దీని లక్ష్యం.

# జమ్మూ కాశ్మీర్‌లో చారిత్రక ఘట్టం

మొదటి పేజి తరువాయి

అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. మొత్తం మూడు దశల్లో పోలింగ్ నిర్వహించేలా కేంద్ర ఎన్నికల కమిషన్ ఇదివరకే నోటిఫికేషన్ జారీ చేసింది. దీనికి అనుగుణంగా ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇక్కడ ఉన్న మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య.. 90. నేడు పాంపోర్, త్రాల్, పుల్వామా, రాజ్‌పొరా, జైనపొరా, షోపియాన్, డీహెచ్‌పొరా, కుల్గామ్, దేవ్సార్, దూరు, కోకెర్‌నాగ్, అనంతనాగ్ వెస్ట్, అనంతనాగ్, శ్రీగుఫ్వారా-బిజ్‌బెహరా, షాంగస్-అనంతనాగ్ ఈస్ట్, పహల్‌గామ్, ఇందర్వాల్, కిష్తవార్, పద్దెర్-నాగ్‌సెని, భదర్వా, దోడా, దోడా వెస్ట్, రాంబన్, బనిహాల్ నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతోంది. తొలిదశలో 23,27,580 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 11,76,462 మంది పురుషులు, 11,51,058 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. మొత్తం 3,276 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. 14,000 మంది పోలింగ్ సిబ్బంది విధి నిర్వహణలో ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గులాం అహ్మద్ మిర్, సీపీఎం నేత మహ్మద్ యూసుఫ్ తరిగామి, నేషనల్ కాన్ఫరెన్స్ రాష్ట్ర కార్యదర్శి సకినా ఇటూ, పీడీపీకి చెందిన సర్తాజ్ మద్నీ అబ్దుల్ రెహ్మాన్ వీరి.. వంటి కీలక అభ్యర్థులు ఈ తొలి విడత ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటోన్నారు. బీజేపీ సీనియర్ నేత సునీల్ శర్మ, మాజీ ఎమ్మెల్యే దిలీప్ సింగ్ పరిహార్ తొలి విడత ఎన్నికల బరిలో నిలిచారు. మొత్తంగా 219 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అక్టోబర్ 8వ తేదీన ఓట్ల లెక్కింపును షెడ్యూల్ చేసింది కేంద్ర ఎన్నికల కమిషన్.

## జానీ మాస్టర్ వివాదంలో కీలక పరిణామం..

# తెలంగాణ మహిళా కమిషన్ కు ఫిర్యాదు

హైదరబాద్ : లైంగిక వేధింపుల ఆరోపణల కేసులో కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే జానీ మాస్టర్ పై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేయగా తాజాగా సీన్ లోకి మహిళా కమిషన్ ఎంటర్ అయింది. మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన జానీపై చర్యలు తీసుకోవాలని బుధవారం మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారదకు మహిళా సంఘం సభ్యులు కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు విచారణను పోలీసులు వేగవంతం చేసిన తరుణంలో మరోవైపు మహిళా న్ కు ఫిర్యాసంఘం కమిషదు అందడంతో జానీ మాస్టర్ పై ఆరోపణల వ్యవహారంలో ఏం జరగబోతున్నదనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. కాగా జానీ మాస్టర్ విషయంలో ఓ బాధితురాలు ముందడుగు వేయగా ఆ వెంటనే మరో యాక్టర్ పూనం కౌర్ ఏకంగా ఓ ప్రముఖ దర్శకుడిపై తాను గతంలో ఫిర్యాదు చేసినా సినీ పెద్దలు ఎవరూ పట్టించుకోలేదంటూ చేసిన వ్యాఖ్యలు రచ్చగా మారాయి. ఈ నేపథ్యంలో తీగ లాగితే డొంక కదిలిన చందంగా జానీ మాస్టర్ వ్యవహారంతో టాలీవుడ్ లో ప్రకంపనలు రేపుతుందా లేకా షరా మామూలే అన్నట్లు అంతా సర్దుకుపోతుందా అనేది కాలమే నిర్ణయించాల్సి ఉంది.

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం.. రూ. 99 కే నాణ్యమైన మద్యం

మొదటి పేజి తరువాయి

ఈ మీటింగ్‌లో నూతన మద్యం పాలసీ, వాలంటీర్ వ్యవస్థపై సుదీర్ఘ చర్చ జరిగింది. అలాగే మరికొన్ని అంశాలపై కూడా మంత్రులతో సీఎం చర్చించారు. చివరకు ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇందులో కొత్తం మద్యం పాలసీకి ఆమోదం తెలిపింది. అలాగే నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులో ఉంచాలని, సగటున మద్యం ధర రూ. 99 గా(క్వాటర్) ఉండాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ మద్యం దుకాణాలకు అనుమతిస్తూ కేబినెట్ నిర్ణయం.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ. వంద లోపు నాణ్యమైన మద్యం అందుబాటులోకి రావడానికి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అలాగే భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని నిర్ణయించారు. కౌలు రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకోగా.. వాలంటీర్ వ్యవస్థపై సూదీర్ఘంగా చర్చ, బీసీలకు 33 శాతం రిజర్వేషన్‌పై కూడా చర్చించిన కేబినెట్.. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.


# బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చిన హైకోర్టు

మొదటి పేజి తరువాయి

పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆదేశించింది. కూల్చివేతలకు 15 రోజుల గడువు కూడా విధించింది. పూర్తి వివరాల్లోకి వెళితే... నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూమిలో నిర్మించారని... ఈ అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని మున్సిపల్ అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేందుకు మున్సిపల్ అధికారులు సిద్ధమయ్యారు. దీంతో, బీఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. తమ కార్యాలయాన్ని రెగ్యులరైజ్ చేసే విధంగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును బీఆర్ఎస్ కోరింది. పిటిషన్ ను విచారించిన హైకోర్టు... ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. పార్టీ ఆఫీస్ ను నిర్మించక ముందే అనుమతులు తీసుకోవాలని... కట్టిన తర్వాత ఎలా అనుమతి తీసుకుంటారని ప్రశ్నించింది. 15 రోజుల్లోగా పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించింది. అంతేకాదు... బీఆర్ఎస్ పార్టీకి రూ. 1 లక్ష జరిమానా విధించింది.

# వైసీపీకి భారీ షాక్.. పార్టీకి రాజీనామా చేసిన బాలినేని


మొదటి పేజి తరువాయి



తన రాజీనామా లేఖను ఆయన పార్టీ అధినేత జగన్ కు పంపించారు. కొంత కాలంగా పార్టీ అధిష్ఠానంపై బాలినేని తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పలు సందర్భాల్లో పార్టీ నాయకత్వంపై ఆయన బహిరంగంగానే కామెంట్స్ చేశారు. ఇప్పటికే బాలినేని అనుచరులు చాలా మంది వైసీపీని వీడి టీడీపీలో చేరిపోయారు. బాలినేని ఒంగోలు నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉమ్మడి ఏపీలో బాలినేని మంత్రిగా పని చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ ను వీడి ఆయన వైసీపీలో చేరారు. 2014లో వైసీపీ తరపున పోటీ చేసిన ఓటమిపాలయ్యారు. 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున గెలుపొంది... రెండున్నరేళ్ల పాటు మంత్రిగా పని చేశారు. ఆ తర్వాత మంత్రి పదవి దక్కకపోవడంతో ఆయన తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. వైసీపీకి బాలినేని గుడ్ బై చెప్పబోతున్నారని కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. వైవీ సుబ్బారెడ్డితో కూడా బాలినేనికి విభేదాలు ఉన్నట్టు కథనాలు వచ్చాయి. ఇటీవలే జగన్ ను కూడా బాలినేని కలిశారు. ఇద్దరి మధ్య దాదాపు గంటసేపు చర్చలు జరిగాయి. జగన్ బుజ్జగించినప్పటికీ బాలినేనిలో మార్పు రాలేదు. మరోవైపు నిన్న జనసేన నేత నాగబాబును బాలినేని కలిసినట్టు తెలుస్తోంది. ఈ పరిణామాలన్నింటి తర్వాత ఆయన వైసీపీని వీడారు. బాలినేని ఏ పార్టీలో చేరతారనే విషయంలో క్లారిటీ లేకపోయినప్పటికీ... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో ఉన్న సన్నిహిత సంబంధాల కారణంగా ఆయన జనసేనలో చేరే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.

# బీజేపీ ప్రభుత్వం వరద సాయం ఇచ్చిందా చంద్రబాబూ...ప్రజలకు చెప్పండి

మొదటి పేజి తరువాయి



ఇంత పెను విపత్తు ఏపీని తాకి చిగురాకులా ఏపీ వణికినా కూడా కేంద్రం నుంచి అధికారికంగా ఇంత స్థానం వచ్చింది అన్న ప్రకటన అయితే లేదు. నిజానికి ఇలాంటి విపత్తులు వచ్చినపుడు కేంద్ర బృందాలు వచ్చి అంతా అంచనా కట్టి ఇచ్చే నివేదిక వరకూ చూడకుండా తక్షణ ఆర్థిక సాయం ప్రకటిస్తూ ఉంటారు. అలా ఏపీకి ఆర్థిక సాయం కేంద్రం ఇచ్చినట్లుగా అధికారికంగా అయితే లేదు. మరో వైపు చూస్తే జాతీయ విపత్తుగా దీనిని పరిగణించాలని చంద్రబాబు కోరారు. కానీ కేంద్రం ఆ దిశగా ఆలోచన చేసినట్లు లేదు. మరో వైపు కేంద్ర వ్యవసాయ మంత్రి సీనియర్ మోస్ట్ నేత శివరాజ్ సింగ్ చౌహాన్ ఏపీలో పర్యటించి తాను వేసినా అంచనా నివేదికను కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు ఇచ్చారు. మరో వైపు కేంద్ర బృందం కూడా అంచనా వేసింది. అది కూడా తొందరలోనే కేంద్రానికి చేరుతుంది. ఇక చూస్తే వరదలు వచ్చి జనాలు నరకం ఈ రోజుకీ చూస్తున్నారు. ఇరవై రోజులు ఇట్టే గడచిపోయాయి. కానీ వారికి పైసా సాయం కూడా అందలేదు. ఇక ఏపీ ప్రభుత్వం అయితే తాజాగా వరద సాయం ప్రకటించింది.మరి కేంద్ర సాయం ఎంత ఇచ్చారు, అసలు ఇచ్చారా లేక ఇస్తారా అన్న దాని మీద చర్చలు సాగుతున్నాయి. ఇదిలా ఉంటే ఇదిలా ఉంటే కేంద్ర సాయం మీద చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేయడంతోనే అంతా డిస్కషన్ చేస్తున్నారు. బాబు ఏమన్నారు అంటే రాష్ట్రానికి కేంద్ర సాయం గురించి ఇపుడే చెప్పలేమని. అంతే కాదు ముందుగా అంచనా వేయడం కూడా సరికాదు అని. వచ్చాకనే ఏ సంగతీ వెల్లడిస్తామని కూడా బాబు అన్నారు. బాబు అన్న మాటలను బట్టి చూస్తే కేంద్ర సాయం వస్తే చెబుతామని అంటున్నారు. అంటే ఈ రోజుకీ రాలేదని అర్థం చేసుకోవాలి. మరి ఇంతటి ప్రకృతి విలయం సంభవించాక కూడా కేంద్ర సాయం తొందరగా రావాలి కదా అన్న చర్చ కూడా సాగుతోంది. మరో వైపు చూస్తే ఎంత వస్తుంది అన్న అంచనా వేయలేమని బాబు అంటున్నారు. అంటే వేల కోట్లు నష్టం జరిగింది అని ఏపీ ప్రభుత్వం తేల్చింది. అది కూడా ప్రాథమిక అంచనాగా పేర్కొంది. అంటే ఏడు వేల కోట్ల రూపాయల దాకా నష్టం వచ్చింది అని అంటున్నారు. మరి అంత మొత్తం కేంద్రం ఇవ్వాలని బాబు ఆశిస్తున్నారా అన్నది చూడాలి. మరి అంత ఆశించినా కేంద్రం ఇవ్వదని కూడా టీడీపీ కూటమి పెద్దలు భావిస్తున్నారా అన్నది మరో చర్చ. ఏపీలో టీడీపీ కూటమిలో మూడు ప్రధాన పార్టీలు ఉన్నాయి. ఈ మూడు పార్టీలలో బీజేపీ ఉంది. మరి బీజేపీ ఇప్పటికి అయినా పెద్ద ఎత్తున సాయం చేయాల్సి ఉంది అని అంటున్నారు. అలా కాకుండా నానుస్తూ పోతే వరద నష్టం కష్టం ఇంకా పెరుగుతుంది అని అంటున్నారు. మరో వైపు ఏపీ ప్రభుత్వం వరద సాయం చేస్తుంది. దానికి సొమ్ము అన్నది ఏపీ ప్రభుత్వం తన సొంత ఖజానా నుంచే పెట్టుకుంటోందా అన్న ప్రశ్నలు ఉన్నాయి. ఆ మధ్యన ఏపీ తెలంగాణాలకు కలిపి మూడు వేల కోట్ల రూపాయలు విడుదల చేశామని కేంద్రం ప్రకటించింది అన్నది వైరల్ అయింది. అయితే అలాంటిది ఏమీ లేదని బాబు తేల్చేశారు. ఏది చూసినా కూడా కేంద్ర సాయం మీద భిన్నమైన స్పందనలే కనిపిస్తున్నాయి. కేంద్రం సాయం చేస్తుందా చేస్తే ఎంత అన్నది ఎవరి లెక్కలు అంచనాలూ వారికి ఉన్నాయి. అందుకే బాబు ముందే ఎలాంటి అంచనాలు పెట్టుకోవద్దని చెప్పేసారు. అంటే బాబుకు ఎంత వస్తుందో మనసులో ఒక అంచనా ఉందా అన్నది కూడా చర్చిస్తున్నారు. ఏది ఏమైనా వరద సాయం అన్నది ఆలస్యం లేకుండా కేంద్రం చేయాలి. ఆ విధంగా రాష్ట్రం ఒత్తిడి పెట్టాల్సి ఉంది. మరి కూటమి ప్రభుత్వం అక్కడా ఇక్కడా ఉన్నా కూడా ఏపీ వరద బాధితులకు ఎంత ఒరిగేది ఎంత దక్కేది అన్నది తొందరలోనే తేలుతుంది అని అంటున్నారు.

# పారిశ్రామికవేత్తలకు తెలంగాణ వడ్డించిన విస్తరి

మొదటి పేజి తరువాయి

బుధవారం మాదాపూర్ శిల్పకళా వేదికలో కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ-2024 అవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చేసిన కృషిని ఎవరూ మరువలేరని అన్నారు. విధానపరమైన రూపకల్పనలు లేకుండా రాష్ట్రంలో అభివృద్ధి చెందదని తెలిపారు. ప్రభుత్వం విధానాలను కొనసాగించినప్పుడే రాష్ట్రం డెవలప్ అవుతుందని పేర్కొన్నారు. పరిశ్రమలకు గత ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీలను చెల్లిస్తామని హామీ ఇచ్చారు. పాలకులు మారినా.. విధానాలు మాత్రం కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. 1994-2004 మధ్య కాలంలో చంద్రబాబు ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. 2004 తరువాత కూడా మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వాటిని కొనసాగించారని పేర్కొన్నారు. మంచి పనులు ఎవరు చేసినా.. వాటిని కొనసాగిస్తామని తెలిపారు. సమగ్ర అధ్యయనంతో ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ఉంటుందని అన్నారు. అదేవిధంగా పారిశ్రామికవేత్తలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు తెలంగాణ వడ్డించిన విస్తరి అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రపంచంతో పోటీ పడేందుకు కొత్తగా ఫ్యూచర్ సిటీ ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మూసీ నది ప్రక్షాళన చేపట్టామని అన్నారు. మూసీ అంటే మురికి కూపం కాదని త్వరలోనే నిరూపిస్తామని అన్నారు. ప్రపంచ పర్యాటకులు మూసీని వచ్చి చూసేలా తయారు చేస్తామని, అమెరికా, లండన్ మాదిరిగా నదిని తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ అన్నారు. ఒకప్పుడు కృష్ణా జిల్లా లో ఎకరం అమ్మితే.. హైదరాబాద్ లో ఎకరాలకు ఎకరాలు కొనేవాళ్లని గుర్తు చేశారు. నేడు ఆ పరిస్థితి లేదని, ఇప్పుడు తెలంగాణలో ఎకరం అమ్మితే ఏపీ లో 100 ఎకరాలు కొనొచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభంలో ఉందని, రైతుల అభ్యున్నతి దృష్టిని పెట్టుకునే వారికి రూ.2 లక్షల రుణమాఫీ చేశామని స్పష్టం చేశారు. అయినా రైతుల కష్టాలు తీరడం లేదని అన్నారు. ఒక కుటుంబంలో అంతా వ్యవసాయానికే పరిమితం కావొద్దని, ఆ పని కొనసాగిస్తేనే ఇతర రంగాలపై దృష్టి సారించాలని సూచించారు. పీవీ నర్సింహారావు ప్రధానమంత్రి అయ్యాక పారిశ్రామిక విధానంలో అనేక మార్పులు తెచ్చారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రపంచంతో మనం పోటీ పడేలా విధివిధానాలు మార్చారని తెలిపారు. నేడు మనం ప్రపంచంతో పోటీ పడుతున్నామంటే పీవీ, మన్మోహన్‌సింగ్‌యే కారణమని అతన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీ-2024ను సీఎం రేవత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు సృష్టించేందుకే ఈ కార్యక్రమమని తెలిపారు. పాలసీ లేకుంటే ఏ ప్రభుత్వం నడవదని.. తెలంగాణకు మరిన్ని పెట్టు బడులను ఆకర్షించేందుకు ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీ తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. వ్యాపార విస్తరణను మరింత సరళీ కృతం చేసేందుకు ఈ కొత్త పాలసీ ఉపయోగ పడుతుందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఇన్సెంటీవల్ హామీలను మేము నెరవేరుస్తామని సీఎం వెల్లడించారు. చిన్న గ్రామాలుగ ఉన్న మాదాపూర్, కొండాపూర్ ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందాయని.. ఐటీ, ఫార్మా రంగాల్లో మనం దూసుకుపోతున్నామన్నారు. మంచి పనులు ఎవరూ చేసినా కొనసాగిస్తాం. అందులో సందేహం లేదని తెలిపారు. పట్టాలు పొందిన విద్యార్థులకు ఉద్యోగాలు రావడం లేదు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్లు.. నైపుణ్యాలు ఉండటం లేదని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. టాటా ఇండస్ట్రీస్‌తో మాట్లాడి రూ, 2400 కోట్లు ఐటీఐలను అభివృద్ధి చేస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీకి ఆనంద్ మహీంద్రాను వీసీగా నియమించాం. సాంకేతిక నైపుణ్యం లోపించిన వారికి ఉద్యోగాలు రావడం లేదు. యువతలో సాంకేతిక నైపుణ్యం పెంచితే ఉద్యోగాలు వస్తాయి. వ్యవసాయం సంక్షోభంలో ఉందిని ఎవరూ వదలద్దు. వ్యవసాయం మన సంస్కృతి. రైతులను రుణాల నుంచి విముక్తి . వ్యవసాయాన్కల్పించాం. ఎవరూ గతంలో కృష్ణా గుంటూరులో ఒక ఎకరం అమ్మితే హైదరాబాద్‌లో 10 ఎకరాలు వచ్చేవి. ఇప్పుడు హైదరాబాద్‌లో 1 ఎకరం అమ్మితే గుంటూరులో 100 ఎకరాలు కొనొచ్చు. మూసీ అంటే మురికి కూపం కాదు అని నిరూపిస్తాం. మూసీని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. విద్యార్థులకు బట్టలు కూటే బాధ్యత కూడా మహిళలకే ఇచ్చాం' అని తెలిపారు.

# వన్ నేషన్.. వన్ ఎలక్షన్ సాధ్యం కాదు: కాంగ్రెస్ పార్టీ

మొదటి పేజి తరువాయి




మరో కీలక ముందడుగు పడింది. జమిలీ ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు మాజీ రాష్ట్రపతి రామ్?నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ రిపోర్టుకు కేంద్ర కేబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ అధ్యక్షతన ఇవాళ (సెప్టెంబర్ 18) జరిగిన మంత్రి మండలి సమావేశంలో రామ్ నాథ్ కోవింద్ కమిటీ రిపోర్టుకు మోడీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాగా, జమిలీ ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించి.. తగిన సూచనలు చేసేందుకు మోడీ సర్కార్ ఏర్పాటు చేసిన రామ్ నాథ్ నేతృత్వంలోని కమిటీ వన్ నేషన్ వన్ ఎలక్షన్?కు పాజిటివ్? రిపోర్టు ఇవ్వగా.. ఆ నివేదికకు మోడీ కేబినెట్ అప్రూవల్ తెలపడంతో జమిలీ ఎన్నికల నిర్వహణ దిశగా తొలి అడుగు పడింది. ఈ క్రమంలో జమిలీ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. దేశంలో వన్ నేషన్.. వన్ ఎలక్షన్ సాధ్యం కాదని తేల్చి చెప్పింది. కాంగ్రెస్?తో పాటు దేశంలోని మరో 15 పార్టీలు వన్ నేషన్ వన్ ఎలక్షన్?ను వ్యతిరేకించాయి. జమిలీ ఎన్నికలపై ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే రియాక్ట్ అయ్యారు. వచ్చే నెలలో జరగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను బుధవారం ఖర్గే విడుదల చేశారు. ఈ సందర్భంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్? గురించి మాట్లాడుతూ.. హర్యానా, జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రజల దృష్టిని మళ్లించేందుకు బీజేపీ చేసే ప్రయత్నమని అన్నారు. దేశంలో జమిలీ ఎన్నికల నిర్వహణ విజయవంతం కాదని.. దీనిని ప్రజలు కూడా అంగీకరించరని ఖర్గే పేర్కొన్నారు.

## రేవంత్ వర్సెస్ కేటీఆర్.. తెలంగాణలో స్టేటస్ పాలిటిక్స్

మొదటి పేజి తరువాయి

దానిని నిన్న ఘనంగా ఆవిష్కరించారు కూడా. ఈ విగ్రహం ఏర్పాటుతో రాష్ట్ర రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. ముఖ్యంగా రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల వరకూ దారితీసింది. రాజీవ్ గాంధీ విగ్రహంతో బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రిపై ఇష్టారీతిన విమర్శలు చేస్తున్నారు. అయితే.. వారిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంకా ముందు వరుసలో ఉన్నారు. సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటును ఆయన ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వస్తున్నారు. అదే స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రికి సవాళ్లు విసురుతూ వచ్చారు. విగ్రహం ఏర్పాటు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య చాలా సందర్భాల్లోనూ మాటలయుద్ధం కొనసాగింది. సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదని, దానిని తాము అధికారంలోకి వచ్చాక తొలగిస్తామని కేటీఆర్ సవాల్ చేశారు రాజీవ్ విగ్రహం ప్లేసులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేశారు. దానికి రేవంత్ రెడ్డి బదులిస్తై.. టచ్ చేసి చూడండి అంటూ ఘాటు రిప్లై ఇచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహం మీరు అధికారంలో ఉన్న పదేళ్లలో ఎందుకు గుర్తుకు రాలేదంటూ ప్రశ్నించారు. ఎట్టకేలకు నిన్న విగ్రహాన్ని ప్రారంభించడంతో ఆ వివాదం మరింత రాజుకుంది. విగ్రహం ఏర్పాటైన సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సచివాలయం త్రిమూర్తుల సంగమం అంటూ ప్రస్తావించారు. అంబేద్కర్ సచివాలయం ముందు పవిత్ర త్రిమూర్తులు, అమరజ్యోతి నడుమ తెలంగాణ తల్లి విగ్రహం నిలువెత్తు నిదర్శనమని చెప్పుకొచ్చారు. కానీ.. రేవంత్ రెడ్డి మాత్రం సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి తెలంగాణ మొత్తాన్ని కించపరిచారని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని విమర్శించారు. బీఆర్ఎస్ తప్పకుండా మళ్లీ అధికారంలోకి వస్తుందని.. తాము అధికారం చేపట్టాక ఆ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు లేదంటే జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి ఇంటికి పంపిస్తామని చెప్పారు. దీనికి రేవంత్ రెడ్డి సైతం కౌంటర్ ఇచ్చారు. భారతదేశంలో ఐటీ విప్లవం రాజీవ్ గాంధీ వల్లనే ప్రారంభమైందని, రాజీవ్ గాంధీ వల్లనే కేటీఆర్ ఐటీ మంత్రి అయిండని పేర్కొన్నారు. ఇప్పుడు ఆయన వల్లనే ట్విట్టర్ వాడుతున్నాడని.. అదే లేకుంటే గుంటూరు లేదా సిద్దిపేట రోడ్ల మీద ఇడ్లీ, వడలు అమ్ముతూ ఉండేవాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. మొత్తంగా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు మరోసారి రేవంత్, కేటీఆర్ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లకు దారితీసిందనే చెప్పాలి. ఒకరిపై మరొకరు పైచేయి సాధించేందుకు స్టేటస్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారనే టాక్ నడుస్తోంది.

## ఉచిత హామీలపై విచారణ చాలా అవసరం: సుప్రీంకోర్టు

ఢిల్లీ : ఎన్నికలు వచ్చింది మొదలు రాజకీయ పార్టీలు ఉచిత హామీలతో ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తాయి. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో ఉచిత హామీలు ఎక్కువ అయిన నేపథ్యంలో దీన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను పరిగణనలోకి తీసుకోవాలని, వీటి విచారణ అత్యంత ముఖ్యమని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. దీనికి సంబంధించి అవతలి పక్షం వాదనలు కూడా వినాల్సి ఉండటంతో ప్రస్తుతం విచారణ కుదరదని కానీ పరిగణనలోకి తీసుకుంటామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం తెలిపింది. అంతకుముందు ఉచిత హామీలు ఇచ్చే రాజకీయ పార్టీల గుర్తుల్ని నిలిపివేయాలని అలాగే వాటిని రద్దు చేసేలా ఎలక్షన్ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ మార్చి 20న న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ పిటిషన్ దాఖలు చేశారు. ఉచితాలను అందించడం అనేది లంచగొండితనానికి సమానమైన అనైతిక ప్రవర్తన అని, ఇది ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఓటర్లను ఆకట్టుకోవడానికి ఇలాంటి ఉచితాలు ఇవ్వడం ద్వారా అధికారంలో ఉండటానికి మభ్య పెట్టినట్లవుతుందని తన పిటిషన్‌లో తెలిపారు. అయితే తాజాగా దీనిని విచారించాలని పిటిషనర్ కోర్టును కోరగా దీనికి సంబంధించి అవతలి పక్షం వాదనలు కూడా వినాల్సి ఉండటంతో ప్రస్తుతం విచారణ కుదరదని న్యాయమూర్తి పేర్కొన్నారు.

## వన్ నేషన్ - వన్ ఎలక్షన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం

మొదటి పేజి తరువాయి

శీతాకాలం పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనుంది. ఈ నివేదికలో ఇచ్చిన సూచనల మేరకు తొలి దశగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగిన 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలను కూడా నిర్వహించాలని కమిటీ సిఫార్సు చేసింది. దీంతో దేశం మొత్తం నిర్ణీత వ్యవధిలో అన్ని స్థాయిల్లో ఎన్నికలు నిర్వహించవచ్చు. ప్రస్తుతం నాలుగు రాష్ట్రాలు%%% ఆంధ్ర ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశాలో ఒకేసారి లోక్ సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలు జరగగా%%% మిగతా రాష్ట్రాల్లో ఒకేసారి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరగడం లేదు.

**32 పార్టీలు ఒకే..**

ఈ ప్రతిపాదనపై పని చేసేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఉన్నతస్థాయి కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ మార్చిలో తన నివేదికను కేంద్రానికి సమర్పించింది. ఈ కమిటీ 62 రాజకీయ పార్టీలను సంప్రదించింది. వీరిలో 32 మంది ఒక దేశం, ఒక ఎన్నికలకు మద్దతు ఇచ్చారు. కాగా, 15 పార్టీలు వ్యతిరేకించాయి. మరో 15 పార్టీలు స్పందించలేదు. అందులో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో బీజేపీతో పాటు చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ, నితీష్ కుమార్‌కు చెందిన జేడీయూ, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్జేపీ (ఆర్) పెద్ద పార్టీలు. జేడీయూ, ఎల్జేపీ (ఆర్)లు ఒకే దేశం, ఒకే ఎన్నికలకు అంగీకరించగా, టీడీపీ మాత్రం దీనిపై ఎలాంటి సమాధానం చెప్పలేదు.జెడియు, యల్‌జెపి (=%) ఒక దేశం, ఒక ఎన్నికలకు మద్దతు ఇచ్చాయి, ఇది సమయం మరియు డబ్బు ఆదా చేస్తుందని పేర్కొన్నాయి. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ, సీపీఎం, బీఎస్పీ సహా 15 పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. అయితే జార?ండ్ ముక్తి మోర్చా, టీడీపీ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ సహా 15 పార్టీలు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు.

**కమిటీ సిఫార్సులు..**

లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలి.,స్థానిక సంస్థల ఎన్నికలు (మున్సిపాలిటీలు, పంచాయతీలు వంటివి) 100 రోజులలోపు నిర్వహించాలి., ఈ సిఫార్సుల అమలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలి.,, ఉమ్మడి ఓటరు జాబితా, ఒకే ఓటరు గుర్తింపు కార్డు వ్యవస్థ ఉండాలి, దీనిని కేంద్ర ఎన్నికల సంఘం , రాష్ట్ర ఎన్నికల అధికారులతో సంప్రదించి తయారు చేయాలి వంటి ముఖ్యమైన అంశాలను కేంద్రానికి సిఫార్సు చేసింది.

భారీ ఖర్చు.. అభివృద్ధికి ఆటంకం..

ఎన్నికలు ఎప్పుడు వచ్చిన అది పండుగ వాతావరణాన్ని తీసుకొస్తుంది. అయితే, ఎన్నికల నిర్వహణకు భారీ మొత్తం లో ఖర్చు చేస్తోంది ప్రభుత్వం. దీని వల్ల ప్రజాధనం వృధాగా ఖర్చు అవుతోందనిమోదీ, అమిత్ షా తో సహా బీజేపీ నేతలు చెబుతూ వస్తున్నారు. ఒకసారి లోక్ సభ ప్రధాని తో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరిగితే ఖర్చు తగ్గించవచ్చని కేంద్రం భావిస్తోంది. ఈ క్రమంలో వన్ నేషన్, వన్ ఎలక్షన్ నినాదాన్ని తెర మీదకు తెచ్చింది. ఇది అమల్లోకి వస్తే భారీగా ఖర్చు తగ్గుతుందని.. అలాగే అభివృద్ధికి ఆటంకం కలగదని బీజేపీ నేతలు పేర్కొన్నారు. అయితే పార్లమెంట్ లో ప్రవేశ పెట్టబోయే ఈ బిల్లు ఆమోదం పొందుతుందో లేదో వేచి చూడాలి. కాంగ్రెస్ మాత్రం ఈ బిల్లును వ్యతిరేకిస్తోంది.

## ఓటర్లపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి ఎంపీడీవో





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): గురువారం టేకులపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో స్థానిక సంస్థల ఎలక్షన్ ఓటర్ లిస్ట్ గురించి వివరణ తెలియజేసిన ఎంపీడీఓ రవీంద్ర రావు , ఎంపీవో లక్ష్మి గణపతి గాంధీ,అన్ని రాజకీయ పార్టీ ల అధ్యక్షులు, కార్యదర్శులు, మరియు మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు ఓటర్ లిస్ట్ పై ఏమైన సమస్యలు అభ్యంతరాలు ఉంటే స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి కి కానీ ఎంపీడీఓ కార్యాలయం లో గాని రాతపూర్వకంగ ఇవ్వగలరని తెలిపారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, గుగులోత్ రామ్ చందర్ నాయక్, సిపిఐ , బోడ మంగిలాల్ నాయక్, ధర్మపురి బ్రహ్మ చారి, ఇస్లావత్ రెడ్యానాయక్, ఈది గణేష్, మోకాళ్ళ పోషల్, బాబు, రవి, సర్దార్, మూడ్ గణేష్, బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటు కారణంగా మరణించిన పోలీస్ అధికారుల కుటుంబాలకు చెక్కులను అందజేసిన

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వరస్తూ గుండెపోటుతో ఇటీవల మరణించిన ఏఎస్సై చీమా కుటుంబానికి మరియు చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ గుండెపోటు కారణంగా మరణించిన ఏఎస్సై శ్రీనివాసరావు గారి కుటుంబాలకు ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తన కార్యాలయంలో చెక్కుల రూపంలో భద్రతా సంక్షేమ నిధి నుండి చేయూత ఫండ్ ద్వారా ఒక్కొక్కరికి 1,00,000/-(లక్ష రూపాయల) నగదును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం తరఫున మరణించిన పోలీసుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు,కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ మండలి బోర్డు ను ప్రక్షాళన చెయ్యాలి

### తెలంగాణ బిల్డింగ్ - కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్ కుమార్ డిమాండ్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : పోరాడి సాధించుకున్న తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ను ప్రక్షాళన చేయాలని తెలంగాణా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు గురువారం ఉదయం శేషగిరి భవన్ లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేర్పుల మల్లిఖార్జున్ అధ్యక్షతన జరిగిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం లో అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ సంక్షేమ మండలి నీ కార్మిక సంఘాల ప్రతీధులతో పాలక మండలి నీ నియమించాలని సంక్షేమ పథకాలను ప్రయివేట్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లకు దారాదత్తం చేసే ఆలోచన విరమించుకోవాలని అయన కోరారు సంక్షేమ పథకాలకు కార్మిక సంఘాల లెటర్ హెడ్ తోనే చెయ్యాలని సహజ మరణానికి 5లక్ష లకు, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ 10 లక్షలు, పెంచాలని వివాహ ప్రసూతి సహాయం లక్ష కు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా గౌరవధ్యక్షుడు ఎస్.కె. సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రం లో కార్మికుల కుటుంబాలు ఆరోగ్యం పరిరక్షణ కోసం ఈ ఎస్ ఐ హాస్పిటల్ కొత్తగూడెం లో 100 పడకలు తో ఏర్పాటు చెయ్యాలి అని, లేబర్ అడ్డల వద్ద కార్మికులకు సెల్టర్ లు మరుగు దొడ్లు ఏర్పాటు చెయ్యాలి అని, కొత్తగూడెం లో డీసీల్ కార్యాలయం ఏర్పాటు చెయ్యాలి అని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జములయ్య, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ,భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి పోగుల కోటేశ్వరరావు, నాయకులు సీతారాములు, కృష్ణ, సురేందర్ రెడ్డి, నరసింహారావు చిన్నా మల్లేష్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ రైతులకు శుభవార్త దసరాకు రైతు భరోసా డబ్బులు..!!




హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రైతులకు అదిరిపోయే శుభవార్త అందింది. దసరా లోపు రైతు భరోసా నిధులు రిలీజ్ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నాహాలు.. చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈనెల 20వ తేదీ అంటే రేపు తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. ఈ సమావేశంలో రైతు భరోసా నిధుల పైన ఓ కీలక నిర్ణయం తీసుకోనుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన రైతు భరోసా నిధులను రిలీజ్ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఎకరానికి 15వేల రూపాయల చొప్పున ఏడాది మొత్తంలో రైతుల ఖాతాలో జమ చేస్తామని కాంగ్రెస్..ఎన్నికల ప్రచారంలో చెప్పింది. ఇప్పుడు ఆ డబ్బులను దసరా లోపు వెయ్యాలని అనుకుంటుంది. ప్రస్తుత లెక్కల ప్రకారం 1. 53 కోట్ల ఎకరాలకు 11475 కోట్లు ఖర్చు అవుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంచనా వేసింది. ఇక రేపు తెలంగాణ కేబినెట్ సమావేశంలో ఈ డబ్బులు రిపీట్ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.

# రైతు బ్యాంకు ఛైర్మన్ రైతు సమస్యలు పరిష్కరించాలి!!

## అసైన్డ్ భూములకు పంట రుణాలు ఇవ్వాలి? పదవులు కాదు ముఖ్యం ప్రజాసేవ కావాలి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి తక్షణమే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో దాదాపు 8 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు , పోరం పోగు భూములు నిషేధిత జాబితాలో గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో పెట్టడం వల్ల బ్యాంకులు పంట రుణాలు నిరాకరిస్తున్నాయని తక్షణమే డిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి స్పందించి రైతులకు అసైన్డ్ భూములకు , పోడు భూములకు, ఇనామ్ భూములకు తక్షణమే జిల్లాలోని 67 సింగల్ విండో సొసైటీల ద్వారా పంట రుణాలను రెన్యువల్ చేసి కొత్త రుణాలను మంజూరు చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, ఈ మధ్యకాలంలో పార్టీ ఫిరాయింపుల దారుల పట్ల అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మచ్చలేని నాయకుడుగా రైతు నాయకుడుగా పేరుపొందిన కొల్లాపూర్ నియోజక వర్గం కేతపల్లి గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి పేద రైతులను ఎందుకు పట్టించుకోవడంలేదని రైతులు ప్రశ్నిస్తున్నారు, జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ పదవి ఆరు నెలల సమయం ఉన్నప్పటికీ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చేరడం పట్ల ఆయనకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించింది, అయినప్పటికీ రాజకీయాల కోసం పదవుల కోసం పాకులాడకుండా ప్రజలకు రైతులకు సేవ చేయాలని అప్పుడే నిజమైన రాజకీయ నాయకుడిగా రాబోయే రోజుల్లో మరెన్నో పదవులు వచ్చే అవకాశాలు ఉంటాయని కొల్లాపూర్ నియోజక వర్గంలోని కాక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రైతాంగం ఎదురుచూస్తుంది, ప్రతి సంవత్సరం వార్షిక ప్రణాళిక బడ్జెట్ పేరుతోన మొక్కుబడిగా బ్యాంకర్ల సమావేశాలు నిర్వహించి లక్ష్యాన్ని చేరకుండా రుణాలను ఇవ్వకుండా బ్యాంక్ అధికారులు మొండి చేయి చూపుతున్న విషయం ఎందుకు తెలవడం లేదని ఈ సందర్భంగా రైతులు ప్రశ్నిస్తున్నారు, ఇదే కొనసాగితే రాబోయే రోజుల్లో రాజకీయంగా ప్రతి పార్టీకి గతంలో టిఆర్ఎస్ పార్టీ అవలంబించిన రైతు వ్యతిరేక విధానాలకు కుప్పకూలిపోయిన సంగతి గుర్తుపెట్టుకొని రైతులకు అందుబాటులో ఉండి రైతు సమస్యలను పరిష్కరిస్తూ రెండు లక్షల రూపాయల రుణమాఫీని వెంటనే చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, 2 లక్షల రూపాయల పంట రుణం కంటే అదనంగా ఉన్న డబ్బును ప్రభుత్వం బ్యాంకుల్లో రైతులు చెల్లించాలని చెప్పడం వల్ల ఈ ప్రభుత్వం పైన పూర్తి స్థాయిలో వ్యతిరేకత ఉంది, ఎన్నికల ముందు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పి ఇప్పటివరకు రుణమాఫీ చేయలేక రైతు భరోసానిధులు విడుదల చేయలేక ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు కూడా అమలు చేయలేక ప్రభుత్వం గడ్డు పరిస్థితిలో నెలకొన్న సంగతి ప్రతి ఒక్క అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుపెట్టుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, అంతేకాక ఇప్పటివరకు రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన రైతులను ప్రజలను ఆదుకోలేదని ఎన్నో సంక్షేమ పథకాలు, ఎన్నో ప్రభుత్వ శాఖల పనితీరు రోజురోజుకు సన్నగిల్లి పోతుందని వాటిపైన దృష్టి కేంద్రీకరించకుండా ప్రభుత్వం వన్ వే పద్ధతిలో పయనిస్తుందని రైతులంటున్నారు, ఇప్పటికైనా జిల్లా డిసిసిబి ఛైర్మన్ రైతు బ్యాంకుకు పెద్దమనిషిగా ఉన్న తరుణంలో రైతు సమస్యలను పరిష్కరించాలని మిగతా మంత్రులు ఎమ్మెల్యేలు తక్షణమే రైతుల సమస్యలతో పాటు నిరుద్యోగ సమస్యలను ఇచ్చిన గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

# మొహమ్మద్ ప్రవక్త బోధనలు, జీవన విధానం ఆచరణాత్మకం

### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అహలేస్తున్నతుల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో గురువారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, బి ఎస్పీ రాష్ట్ర నాయకుడు ఎర్రా కామేష్ , మాజీ కౌన్సిలర్, అహలే సున్నతుల్ జమాత్ పట్టణ అధ్యక్షులు రజాక్, ప్రధాన కార్యదర్శి న్యాయవాది సాదిక్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, జినుగు బాలశౌరి, మొత్కూరి ధర్మారావు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఐ కార్యదర్శి సాబిర్ పాషా మాట్లాడుతూ అన్ని మతాలు, కులాలు, భిన్న సంస్కృతుల నిలయం కొత్తగూడెం అన్నారు. కొత్తగూడెంలో 16 రాష్ట్రాల ప్రజలు ఉంటున్నారని గుర్తు చేశారు. అన్ని పండుగలు అందరం కలసిమెలసి నిర్వహించుకుంటామని, ముందు ముందు ఇదే సంస్కృతీ కొనసాగించాలని ఆకాంక్షించారు. మొహమ్మద్ ప్రవక్త తన జీవన కాలం లో శత్రువులను క్షమించేవారని, విశాల హృదయం తో ఉండేవరన్నారు. ఆయన బోధనలు జీవన విధానం ఆచరణాత్మకం అన్నారు. కొత్తగూడెం డిఎస్పీ షేక్ అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతం అందరికి ఆదర్శప్రాయం అన్నారు. కొత్తగూడెం లో చక్కటి వాతావరణం ఉంటుందన్నారు. రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి మాట్లాడుతూ కొత్తగూడెం లో గణేష్ ఉత్సవాలు, ముస్లిం పండుగల్లో అందరు కలసి చేసుకుంటారని అన్నారు. ఇక్కడ అంత కలసిమెలసి అన్నదమ్ముల్లా జీవిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు నాగసీతారాములు, జె బీ శౌరి, మోత్కూరి ధర్మారావు చెప్పారు. ఈ సంస్కృతీ కొనసాగించాలన్నారు. అన్వర్, గౌస్, మాజీ కౌన్సిలర్ యూసుఫ్, కౌన్సిలర్ ధర్మారావు, దస్తగీర్, రాజ శేఖర్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ లో బానోత్ వినోద్ కుమార్ కింగ్ మేకర్

## గిరిజన బిడ్డకు ప్రోత్సాహం కరువు

పర్వతగిరి (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మల్యాతండ గ్రామ పంచాయితీ పరిధిలోని పంచరాయి తండాకు చెందిన వినోద్ కుమార్ బానోత్ 2018లో వాలీబాల్ నుండి అథ్లెటిక్స్కు మారి, క్రీడల పట్ల మక్కువ పెంచుకున్నాడు. ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీ, అతను తన ప్రయాణాన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభించాడు. హైదరాబాద్ లోని యూట్యూబ్ ట్యుటోరియల్స్, సమ్మర్ క్యాంపుల




ద్వారా నడుస్తున్న ప్రాథమికాలను నేర్చుకున్నాడు. కరోనా మహమ్మారి అతని శిక్షణకు అంతరాయం కలిగించింది, కానీ జ్యోతి మేడమ్ అనే దయగల ఆత్మ అతనికి సహాయాన్ని అందించింది, అతను హైదరాబాద్ లోని గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియంలో కోచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తన అథ్లెటిక్ సాధనలను తిరిగి ప్రారంభించాడు. వినోద్ 800 మీటర్లలో రాష్ట్ర, జాతీయ ఈవెంట్లలో అనేక పతకాలు సాధించడంతో ఈ మద్దతు కీలకమైనది. చెన్నైలో జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2024లో బంగారు పతకం సాధించడం అందులో ప్రధాన విజయం. సహజసిద్ధమైన ప్రతిభ, కనికరంలేని కృషి కలయికతో, అతను ట్రాక్ అండ్ ఫీల్డ్ ప్రపంచంలో ఇసుకను గుర్తించడానికి అసమానతలను ధిక్కరించడానికి



ప్రయత్నిస్తాడు. ప్రస్తుత నివాసం హన్మకొండ జిల్లా తెలంగాణ రాష్ట్రం.

### విద్య :

1వ తరగతి నుండి 4వ తరగతి వరకు ప్రగతి స్కూల్ - తీగరాజుపల్లి 5 నుండి 10వ తరగతి వరకు టి.ఎస్.ఆర్.ఎస్ (బాలురు) బండారుపల్లి ,ఇంటర్ సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్ గ్రూప్ ఏ.ఈ.సి (ఖాతాలు, ఆర్థిక, వాణిజ్యం), కింగ్ కోటి. ,డిగ్రీ ఫైనల్ -సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ కళాశాల, టోలి చౌకి.

### పరుగు పందెంలో ఇటీవల సాధించిన విజయాలు (అండర్-18) :

1) 4వ సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2023 అక్టోబర్ 15 నుండి 17 వరకు వరంగల్లో 800 మీటర్ల పరుగు పందెంను 1:54:20 నిమిషాల్లో పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించాడు. 2) 38వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2023 తమిళనాడులోని కోయంబత్తూరులో నవంబర్ 7 నుండి నవంబర్ 10 వరకు జరిగింది. 800 మీటర్ల పరుగు పందెం ను 1:52:30 నిమిషాల్లో పూర్తి చేసి నాల్గవ స్థానంలో నిలిచాడు. 3) 6వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2024 జనవరి 22 నుండి 25 జనవరి వరకు చెన్నైలో జరిగింది. 800 మీటర్ల పరుగుపందెంను 1.51.61 నిమిషాల్లో పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించాడు. 4) 22వ జూనియర్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2024 మార్చి 8 నుండి 10 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో 800 మీటర్ల పరుగుపందెంను 1.51.30 నిమిషాల్లో పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించాడు.

### జాతీయ స్థాయి విజయాలు :

1) తిరుపతిలో జరిగిన 16వ జాతీయ అంతర్-జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ మీట్ 2018 1.30 సెకన్లలో 600 మీటర్లలో రజత పతకం. 2) తిరుపతి 2019లో జరిగిన 17వ మైలో జాతీయ అంతర్-జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ మీట్ 1.27 సెకన్లలో 600 మీటర్లలో బంగారు పతకం. 3) 35వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2019 గుంటూరులో జరిగిన 600 మీటర్ల పరుగు పందెంలో 1.25 సెకన్లతో బంగారు పతకం. 4) 36వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2021 గౌహతిలో జరిగిన 300మీ ఐదవ స్థానంలో 36.2సె.లతో 5) 37వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2022 గౌహతిలో జరిగిన 800 మీటర్ల నాల్గవ స్థానంలో 1.53 సె. 6) 36వ జాతీయ క్రీడలు 2022 గుజరాత్లో నిర్వహించబడింది. 800మీ పార్టిసిపేషన్ టైమింగ్ 1.54సె 7) 17వ జాతీయ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2022 భోపాల్లో 800 మీటర్లలో ఐదవ స్థానంలో 1.56 సెకన్లతో. 8) భోపాల్లో జరిగిన 5వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2023 800మీ నాల్గవ స్థానంలో 1.52సె.లతో 9) 31వ సౌత్ జోన్ నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2019 ఉడిపిలో జరిగిన 600 మీటర్ల కాంస్య పతకాన్ని 1.26 సెకన్లతో. 10) 32సౌత్ జోన్ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2021 కాలికట్లో 36.2 సెకన్లతో 300 మీటర్ల కాంస్య పతకాన్ని సాధించింది. 11) 33వ సౌత్ జోన్ నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2022 గుంటూరులో జరిగిన 800 మీటర్ల పరుగు పందెంలో 1.56 సెకన్లతో పూర్తిచేసి బంగారు పతకం సాధించాడు.

### ఆర్థిక ప్రోత్సాహం కరువు :

తెలంగాణ ప్రాంత నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన బిడ్డను గత ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సహం అందించుటలో విఫలం కావడం జరిగింది. ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అయినా ఆర్థికంగా ప్రోత్సహించ వలసిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

## నేటి నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలు..

### 30 నిమిషాల ముందే గేట్లు మూసివేయనున్న ట్లు అధికారుల వెల్లడి

హైదరాబాద్(గౌతమ్ న్యూస్): కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లోని



ఉద్యోగాల భర్తీకి యూపీ ఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా ప్రతీయేట లక్షలాది మంది యువత పోటీ పడుతుంటారు. సివిల్ సర్వీసెస్ ఎగ్జామి నేషన్ సీఎస్ఈ 2024 ప్రిలిమినరీ పరీక్ష ఇప్పటికే పూర్తికాగా.. నేటి నుంచి మెయిన్స్ పరీక్షలు ప్రారం భం కానున్నాయి. ఈ ఏడాది దేశవ్యాప్తంగా యూపీఎస్సీ జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిం చిగా.. ఫలితాలు జులై 1న విడుదలయ్యాయి. షెడ్యూల్ ప్రకారం మెయిన్స్ పరీక్షలు సెప్టెంబర్ 20, 21, 22, 28, 29 తేదీల్లో జరుగనున్నాయి. ఆయా తేదీల్లో రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు జరగనున్నాయి, ఉదయం 9 గంటల నుంచి మధ్యా హ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ పరీక్షల ను నిర్వహిస్తారు. ఒక్కో సెషన్ పరీక్ష మూడు గంటల పాటు జరుగు తుంది. మెయిన్స్ పరీక్షలు మొత్తం ఐదు రోజుల పాటు కొనసాగుతాయి. ఈ తేదీల్లో దేశవ్యాప్తంగా 24 పట్టణా ల్లో ఈ పరీక్షలను నిర్వహిం చనున్నారు. హైదరాబాద్ లో మెయిన్స్ పరీక్షల కోసం 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిల్లో 708 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించ బోమని అధికారులు సూచించారు. మెయిన్స్ అనంతరం ప్రతిభకనబరచిన వారిని ఇంటర్వ్యూకి పిలుస్తారు. మెయిన్స్ అనంతరం అర్హత సాధించిన వారిని ఇంటర్వ్యూకి పిలుస్తారు. మెయిన్స్, ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల ఆధారంగా సర్వీసులను కేటాయిస్తారు.

# కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్ట్



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): గత మూడు రోజులుగా అజ్ఞాతంలో ఉన్న డాన్స్ మాస్టర్ జానీ ని హైదరా బాద్ ఎస్ఓటీ, పోలీసులు బెంగళూరులో గురువారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు... ఓ మహిళా డాన్సర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడి పరారీలో ఉన్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ ఈ మేరకు ఆయనను హైదరాబాద్‌కు తీసుకొచ్చేం దుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కేసు నమోదైన నాటి నుంచి జానీ మాస్టర్ నెల్లూరుకు పారిపోయాడని, హైదరాబా ద్ నగరంలోనే ఓ స్నేహితు డి ఇంట్లో తలదాచుకుంటు న్నట్లుగా మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే, ఆయనను వెతికేందుకు మొత్తం నాలుగు బృందాలు రంగంలోకి దిగాయి. అలాంటి వార్తలకు చెక్ పెడుతూ.. ఇవాళ సైబరాబాద్ పోలీసులు జానీ మాస్టర్‌ను బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఇప్పటికే ఇలాంటి ఆరోపణలతోనే ఆయన గతంలో 6 నెలల పాటు జైలు జీవితం కూడా గడిపినట్లుగా తెలుస్తోంది.

# ఆటో,క్యాబ్ యూనియన్ సభలను జయప్రదం చేయండి



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈనెల సెప్టెంబర్ 22. 23 తేదీన జరుగు ఆటో క్యాబ్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు జరగనున్నాయని సిపిఐ. ఏఐటీయూసీ జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్ తెలిపారు. ఈ మహాసభలకు ఆటో కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరుతూ టేకులపల్లి మండల ఆటో వర్కర్స్ యూనియన్ కార్మికులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం పథకం ప్రవేశపెట్టడంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి దుర్గంగా మారిందని వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో కార్మికులకు ప్రభుత్వం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని. రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని. 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని. ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇల్లులు. 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్స్ ఇవ్వాలని. తదితర డిమాండ్స్ కోరుతూ ఈనెల 22. 23 తేదీలలో కొత్తగూడెం బస్టాండ్ దగ్గర. కొత్తగూడెం క్లబ్ లో జరుగు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పెద్ద ఎత్తున ఆటో కార్మికులు తరలిరావాలని రామ్ చందర్ కోరారు.

# 25న కొత్తగూడెం క్లబ్బులో జిల్లాస్థాయి యువ కళాకారుల ఎంపికలు

### జిల్లా యువజన మరియు క్రీడల అధికారి పరంధామరెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం: ఈనెల 25న జిల్లాస్థాయి యువ కళాకారుల ఎంపికలు కొత్తగూడెం క్లబ్ లో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఎం పరంధామ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.28 వ తేదీన జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా ఈ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.15 నుంచి 29 ఏళ్ల లోపు వారు అర్హులని జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన వారిని రాష్ట్రస్థాయికి అక్కడ ఎంపికైన వారిని వచ్చే ఏడాది జనవరి 12 నుంచి 16 వరకు జరిగే జాతీయస్థాయి పోటీలకు పంపిస్తామని వివరించారు.

**జిల్లాస్థాయి పోటీల్లో...**

జానపద నృత్యం ఫోక్ సాంగ్స్ (సోలో, గ్రూప్స్), జానపద గేయాలు (సోలో ,గ్రూప్), కవిత్వం, వ్యాసరచన, పోస్టర్ మేకింగ్, వ్యక్తిత్వంతో పాటు సైన్స్ మేళా విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు ఆసక్తి గల యువతీ యువకులు ఈనెల 23 వరకు పేరు పుట్టినరోజు తేదీ ఆధార్ అడ్రస్ ఫోన్ నెంబర్ ప్రదర్శన పేరు వంటి వివరాలతోఈమెయిల్అడ్రస్‌కు www.dysobhadradri@gmail.com కు లేదా డివైఎస్ఓ కార్యాలయంలో అందజేయాలని సూచించారు వివరాలకు 9505423226 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమంలో సంస్మరణ సభ

### డా.విజేందర్ రావు, గుడివాడ రామలక్ష్మణులు, ప్రసాద్ లకు ఘనంగా నివాళులు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెంలో గురువారం సాయంత్రం స్థానిక ప్రకృతి ఆశ్రమంలో డా.విజేందర్ రావు, గుడివాడ రామలక్ష్మణులు, జివిబి ప్రసాద్ రావుల సంస్మరణ సభ, ఆశ్రమ సలహాదారు మొక్కల వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. డా.విజేందర్ రావు సమాజానికి అందించిన వైద్య, సామాజిక సేవలనుబీ రామలక్ష్మణులు అందించిన కార్మిక, రాజకీయ, సామాజిక సేవలనుబీ జీవిబి ప్రసాద్ అందించిన విద్య, కళా సేవలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బత్తుల కృష్ణయ్య కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు జేబీ శౌరి, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యర్రా కామేష్, పిసిసి సభ్యులు నాగ సీతారాములు, ఆశ్రమం నిర్వాహకులు సుగుణ రావు, మల్లెల రామనాథం, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, సింగరేణి అధికారులు శ్రీకాంత్, రిటైర్డ్ జిఎం ఎస్ వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, సింగరేణి ఎస్టీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంతోటి నాగేశ్వరరావు, షేక్ నబీ సాహెబ్, గౌస్ బాయ్, డాక్టర్ ప్రసన్న కుమార్, ఆనంద్, శివ, మరపాక రమేష్, గుండపు నేనిసతీష్, గడ్డం రాజశేఖర్, తోగరు రాజశేఖర్, సైమన్, తదితరులు పాల్గొన్నారు సభకు వచ్చిన వారికి మొక్కల రాజశేఖర్ మొక్కలను అందజేశారు.తొలత సభకులందరూ వారికి మౌనం పాటించారు.

# ప్రైమరి స్కూల్ హెడ్ మాస్టర్స్ అసోషియేషన్ అధ్యక్షులుగా చల్ల లక్ష్మారెడ్డి..

మెట్ పల్లి,(గౌతమ్ న్యూస్): జగిత్యాల జిల్లాప్రైమరి స్కూల్ హెడ్ మాస్టర్స్ అసోషియేషన్ ఆడహాక్



కమిటీ అధ్యక్షులుగా రాయికల్ మండలం చింతలూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్ల లక్ష్మారెడ్డి ని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం రోజు రాత్రి రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు కోట శ్రవణ్ రెడ్డి, నూతి మల్లయ్య, కె. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో జరిగిన ఆడహాక్ సమావేశంలో జిల్లా కమిటీని నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.ఆడహాక్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయభాస్కర్, జిల్లా అసోషియేట్ అధ్యక్షురాలిగా ధర్మపురి మండలం నక్కలపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోమిరినేని లక్ష్మి ఎన్నికయ్యారు.అలాగే గౌరవ అధ్యక్షులుగా పొట్ట రాజ నర్సయ్య, ఏ. అనిత, బందెల అనిల్ ఎన్నిక కాగా ఆర్థిక కార్యదర్శిగా జరుపుల సుధాకర్, ప్రచార కార్యదర్శిగా దాసరి భీమన్న, ఉపాధ్యక్షులుగా రాచర్ల శ్రీనివాస్,మాచర్ల హేమలత,తిక్కవేలూరి వేణుగోపాల్, మహిళా కార్యదర్శిగా ఆర్. కనకతార సహాయ కార్యదర్సులుగా బి. రెడ్డి, టి. హరిబాబు, ఎల్. రాజు, కె నాగరాజు, ఎమ్. గంగారాజం ఎన్నికయ్యారు. ఇట్టి కార్యక్రమం లో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంబటి భూమేశ్వర్, శంకర్ బాబు, జూపక సుదర్శన్,తులసి ఆగమయ్య మరియు పలువురు ఉపాధ్యాయులు ఎన్నికైన ఆడహాక్ కమిటి కి అభినందనలు తెలిపారు.

# పి.డి.ఎస్.యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి

### పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు




హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): హైదరాబాద్ లో సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీ లోని ఠాగూర్ ఆడిటోరియంలో జరుగు పి.డి.ఎస్.యు. 50 వసంతాల స్వర్ణోత్సవ సభ, అక్టోబర్ 1న ఆల్ ఇండియా పి.డి.ఎస్.యు. ఆవిర్భావ సభలకు విద్యార్థిలోకం అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు పిలుపునిచ్చారు. గురువారం కాకతీయ యూనివర్సిటీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో "50 వసంతాల స్వర్ణోత్సవ సభల వాల్ పోస్టర్స్" ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 78 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో పేదలకు ఉచిత, నాణ్యమైన, కామన్ విద్యా విధానాన్ని అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పాలకులు హై స్కూల్ నుండి యూనివర్సిటీల స్థాయి వరకు విద్య ను ప్రైవేట్, కార్పొరేట్ ,సామ్రాజ్యవాద పెట్టుబడిదారులకు కట్టబెట్టడం వలన విద్యారంగం నేడు పూర్తిగా వ్యాపారమయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 50 ఏళ్ల నుండి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల హక్కుల కోసం ,శాస్త్రీయ విద్య, సమసమాజ స్థాపన ధ్యేయంగా పి.డి.ఎస్.యు. ఉద్యమించిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో మెరికల్లాంటి విద్యార్థి నాయకులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ (జెసిఎస్ ),శ్రీపాద శ్రీహరి, బొమ్మ సాంబయ్య,కోలా శంకర్, చేరాలు, రంగవల్లి ,వరహాలు, రమణయ్య, మధుసూదన్ రాజ్, మారోజు వీరన్న లాంటి ఎంతోమంది విద్యార్థి ఉద్యమంలో అమరులయ్యారని గుర్తు చేశారు. హైదరాబాదులో జరిగే 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో 50 ఏళ్ల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించి, విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో, నూతన ఉత్తేజంతో భవిష్యత్ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున సంఘటితంగా విద్యార్థి ఉద్యమాలను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ నాయకులు అశోక్, సంగీత, అనూష, స్వాతి, నరేష్, పృథ్వి, అజహార్, రమేష్, వీరేందర్, రాజు, సునీల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జెమిలి ఎన్నికలపై ప్రతిపక్షాల రాదంతం తగదు!!

### వన్ నేషన్ వన్ ఎలక్షన్, వన్ నేషన్ వన్ రేషన్, అదే బిజెపి లక్ష్యం!! బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ వెల్లడి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): భారతదేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ దేశవ్యాప్తంగా ఒకే ఎన్నిక నిర్వహించేందుకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వనపర్తి సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు, గౌతమ్ న్యూస్ నెట్వర్క్ ఇన్చార్జితో ఆయన కొద్దిసేపు ముచ్చటిస్తూ పలు విషయాలను



చర్చించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం సుభిక్షంగా గత పది సంవత్సరాల కాలం పాటు ఈ దేశ ప్రజలు సురక్షితంగా జీవించడానికి ప్రధాన కారణం భారతదేశంలో ప్రధానమంత్రి భారతీయ జనతా పార్టీ అగ్ర నాయకుడు నరేంద్ర మోడీ కారణమని అన్నారు, గత పది సంవత్సరాల క్రితమే ఒకే దేశంలో ఒక ఎన్నిక ఒకే దేశంలో ఒకే రేషన్, ఒకే దేశంలో ఒకే ఓటర్ లిస్ట్ అనే సంకల్పంతో ఒక నినాదాలు పెట్టుకొని కంకణం కట్టుకొని పనిచేస్తూ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరుణంలో నరేంద్ర మోడీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ కేంద్ర క్యాబినెట్లో ఆమోదం తెలపడం అభినందనీయమని ఆయన ఈ సందర్భంగా అన్నారు, దేశంలో ఒకేసారి ఒకే ఎన్నిక వస్తే మా బతుకులు చిత్రము అవుతాయని భావించిన ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ యూపీఏ కూటమి భయ ప్రాంతాలకు గురవుతుందని ఆయన ఈ సందర్భంగా ఆరోపించారు, ఒకే ఎన్నిక వస్తే ఈ దేశంలో ప్రతిపక్ష పార్టీలకు మరగడ లేదని సంగతి గుర్తుంచుకొని ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేయడం తగదని ఆయన ఈ సందర్భంగా హితవ్ పలికారు, భారతదేశ పురో అభివృద్ధి కోసం మోడీ చేస్తున్న సేవలను ప్రతిపక్ష పార్టీలు ప్రశంసిస్తూ సహకరించాలని ఆయన ఈ సందర్భంగా ఎంత చేశారు, అంతే కదా వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఈ దేశ భవిష్యత్తుకు పునాది గా మిగులుతుందని ఆర్థిక సంక్షోభంతో పాటు ఒకేసారి ఎన్నికల నిర్వహించడం వల్ల దేశ ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడి రాబోయే రోజుల్లో అప్పుల దేశంగా లేకుండా



ధనిక దేశంగా ప్రపంచం దేశాలలోని అగ్రగామి దేశంగా మిగులుతుందని అందువల్లనే వన్ నేషన్ వన్ ఎలక్షన్, తో పాటు వన్ నేషన్ వన్ రేషన్, వన్ ఓటర్ వన్ నేషన్ అనే సంకల్పంతో ముందుకు సాగుతున్న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రతి ఒక్కరు నిరాజనం పలకాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఈ సందర్భంగా సూచించారు, ఇప్పటికైనా దేశంలోని ప్రతిపక్ష పార్టీలు బిజెపి పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ అభివృద్ధి కోసం సహకరించాలని ఈ దేశాన్ని అన్ని రంగాల్లో కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు, రాజకీయ లబ్ధి కోసం ఏదో ఒకటి మాట్లాడినంత మాత్రాన దేశ ప్రజలు భారతీయ జనతా పార్టీ వదిలిపెట్టకు తప్పదని నాలుగో సారి కూడా బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ఈ సందర్భంగా కుండ బద్దలు కొట్టారు,

# నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. గురువారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఐ డి ఓ సి మినీ సమావేశ మందిరంలో వివిధ బ్యాంకులకు చెందిన అధికారులతో, జిల్లాస్థాయి అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాధాన్యతా రంగాలను పరిగణలోకి తీసుకొని రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ రంగ అభివృద్ధికి రుణాలు ఎంతో ముఖ్యమని చెప్పారు.రుణాల మంజూరు తో రైతులు ఆధునిక వ్యవసాయ పరికరాలు కొనుగోలు, వినియోగంతో అధిక ఉత్పత్తిని సాధించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అంతర్జాల సేవలు అందుబాటు లేని కారణంగా ప్రజలు పౌర సేవలతోపాటు మారుమూల గ్రామాలలో బ్యాంకింగ్ సేవలు పొందడానికి ఆటంకం కలుగుతుందని బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్టెల్ సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించుటకు కార్యచరణ తయారు చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకంలో బ్యాంకులు ఖాతాలు ప్రారంభించడానికి అన్ని బ్యాంకులకు లక్ష్యాలు కేటాయించాలని ఎల్ డి ఎం కు సూచించారు.ఐ టి డి ఏ ద్వారా పెండింగ్ లో ఉన్న యూనిట్లపై మంజూరుకు చర్యలు చేపట్టడంతో పాటు నివేదికలు అందజేయాలని చెప్పారు. మత్స్యకారులకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేయించాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో గిరిజన రైతులు బ్యాంకు రుణం ద్వారా మూడు కోట్ల వ్యయంతో కోల్డ్ స్టోరేజ్ స్థాపించుకున్నారని, దానిని మార్గదర్శకంగా తీసుకుని జిల్లాలోని రైతులు బ్యాంకు రుణాల సహాయంతో మరిన్ని కోల్డ్ స్టోరేజ్ లు నిర్మించుకోవాలని సూచించారు. జిల్లాలోని 23 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాదు నుండి ప్రతి మంగళవారం వ్యవసాయ అధికారులు మరియు శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు ఇస్తున్నారని,ఆ సందర్భంలోఅన్ని బ్యాంకులు రుణమేళాలు, రెన్యువల్సు నిర్వహించాలని,రైతులకు నూతన వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను కోరారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులు వ్యవసాయానికి ఈ ఆధునిక కాలంలో కూడా ఎద్దులను వాడుతున్నారని, వాటి ఖరీదులో మినీ ట్రాక్టర్స్, వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పశుసంవర్ధక శాఖ అధికారి పురందరేశ్వర్, ఎస్సీఈడీ కార్పొరేషన్ సంజీవరావు, ఆర్బిఐ నుంచి పృథ్వి, చీఫ్ మేనేజర్ లోన్స్ శ్రీ నివాస్, ఏపీ ఏపీజీవీబీ ఆర్ ఎం, ఎం ఉదయ్, ఐటీడీఏ ఎస్ ఓ వివిఎన్ భాస్కరరావు, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టు కు నిరసన గా పోలీస్ స్టేషన్ లో బైఠాయించిన తాజా మాజీ సర్పంచులు



నల్లబెల్లి(గౌతమ్ న్యూస్): ప్రజాపాలన ప్రభుత్వం ఇదేనా సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్న కనీసం పట్టించుకొక పోవడం సమంజసమేనా అర్ధరాత్రి సమాచారం లేకుండా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం ప్రజా సామ్య పద్ధతిలో ప్రభుత్వంలో ఉన్న ప్రతినిధులకు మెమోరాండం ఇవ్వడం కోసం ప్రయత్నం చేయడం కూడా తప్పేన సర్పంచ్ ల యొక్క పెండింగ్ బిల్లులను ఇప్పటికైనా స్పందించి చెల్లించాలి బిల్లులు చెల్లించన ఎడల మా యొక్క పోరాటాన్ని ఉదృతం చేస్తాము వాస్తవంగా చెప్పాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు చేస్తుంది కాబట్టే భయపడి సర్పంచులను అరెస్టు చేసి ప్రజాస్వామ్య విధానాన్ని కుని చేస్తుంది ఇప్పటికైనా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచులను ఆహ్వానించి సమస్యలు తెలుసుకుని బిల్లులు చెల్లించడానికి మార్గం ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేస్తున్నాము అని మాజీ తాజా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నానబోయిన రాజారాం అన్నారు.

# వరద బాధితులకు తన ఒక్క నెల జీతం ను సీఎం, డిప్యూటీ సీఎం కి అందజేసిన


### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): హైదరాబాద్ : తెలంగాణ సచివాలయంలో వరద బాధితుల సహాయార్థం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన నెల జీతాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి అందజేశారు.

# వరద బాధితుల సహాయార్థం సింగరేణి కాలరీస్ ఉద్యోగుల ఒక్కరోజు జీతాన్ని

### సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు అందజేసిన యాజమాన్యం, యూనియన్ నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): హైదరాబాద్ : తెలంగాణ సచివాలయంలో వరద బాధితుల సహాయార్థం సింగరేణి కాలరీస్ ఉద్యోగుల ఒక్కరోజు జీతాన్ని 10,25,65,273.18/- రూపాయలను చెక్కును సీఎం రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి అందజేస్తున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ,రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్, ఐఎన్టియుసి నాయకుడు జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కీచక ఆర్.ఎం.పి డాక్టర్ సమీర్ అరాచకాలు అరికట్టాలి!!

## గౌతమ్ న్యూస్ కు స్పందన

## న్యూ లైఫ్ ఆసుపత్రిని సీజ్ చేయాలని ధర్నా!!

## కీచక ఆర్ఎంపిని ఫోక్సో కింద అరెస్టు చేయాలి !

## ఆస్పత్రిని సీజ్ చేసి సమగ్ర దర్యాప్తు జరపాలి!!

## ఆర్.ఎం.పి సమీర్ ను కఠినంగా శిక్షించాలి



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రి లో చికిత్స కోసం వెళ్లిన మహిళను లైంగిక వేదించిన ఆర్ఎంపీ డాక్టర్ను వెంటనే అరెస్ట్ చేయాలని బాధిత మహిళలకు ప్రజా సంఘాలు,మహిళలు, మహిళా సంఘాల మద్దతు తెలుపుతూ ఆస్పత్రి ముందు రోడ్డుపై బైఠాయించి భారీ రాస్తారోకో నిర్వహించారు, ఈ సంఘటనపై స్థానిక పోలీసులు, డి ఎం హెచ్ ఓ, కలెక్టర్లకు ఫిర్యాదు న్యూ లైఫ్ ఆస్పత్రి సీజ్ చేసే వరకు వెళ్లేది లేదంటూ భీష్మించి కూర్చున్న మహిళలు ఆస్పత్రిలో చికిత్స కోసం వచ్చిన మహిళా పట్ల దురుసుగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడిన కీచక ఆర్.ఎం.పి మహమ్మద్ సమీర్ పై ఫోక్సో చట్టం కింద కఠినంగా శిక్షించి




ఆసుపత్రిని శాశ్వతంగా సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సాయంత్రం బాధిత మహిళ, అమే కుటుంబ సభ్యులు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం ఎత్మతాపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి స్వప్న అనే మహిళ నాగర్ కర్నూల్ పట్టణంలోని సహస్రా న్యూ లైఫ్ ఆసుపత్రికి జ్వరంతో బాధపడుతూ బుధవారం వచ్చింది. ఆస్పత్రిలో ఉన్న ఆర్ఎంపి వైద్యుడు మహమ్మద్ సమీర్ మహిళను పరీక్షిస్తూ జ్వరం ఎప్పుటి నుంచి వస్తుందని మాటల్లో పెట్టి ఎంతమంది పిల్లలు అని... వివాహమై ఎన్ని సంవత్సరాలు అయిందని అడిగాడని పిల్లలు కాలేదని చెప్పడంతో నీ భర్త వల్ల పిల్లలు పుట్టరు నా వద్దకు మూడు నెలలు వరుసగా వచ్చి నాతోపాటు నా ముగ్గురు స్నేహితుల వద్ద సంసారం చేస్తే మూడు నెలల్లో గ్యారంటీగా గర్భం వస్తుందని చెప్పడంతో తనతో పాటు ఆమె తల్లి బాధితురాలు ఇద్దరు కలిసి ఆర్ఎంపి వైద్యుడు సమీర్ ను నిలదీయగా మెడికల్ షాప్ నిర్వాహకులు తప్పించినట్లు బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేస్తూ సీఐకి ఫిర్యాదులో పేర్కొంది. బుధవారం ఇంటికి వెళ్లి విషయం భర్త నరేందర్ రెడ్డితోపాటు కుటుంబ సభ్యులకు కన్నీళ్ల పర్యంతమై చెప్పడం జరిగింది. గురువారం రెడ్డి సేవా సమితి బాధ్యులతో పాటు మహిళా సంఘాలతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితులు పేర్కొన్నారు.

ఆస్పత్రిని సీజ్ చేసే వరకు కదిలేది లేదు నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రజలు న్యూ లైఫ్ ఆసుపత్రిని సీజ్ చేసే వరకు కదిలేది లేదని బాధితులతో పాటు ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు భీష్మించు కూర్చున్నాయి. కేసు నమోదు చేస్తున్నామని అతనిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కనకయ్య గౌడ్ చెప్పిన సీజ్ చేసే వరకు కదిలేది లేదని ధర్నాతో పాటు రాస్తారోకోను పెద్ద ఎత్తున కొనసాగించారు. న్యూ లైఫ్ ఆస్పత్రి పై సమగ్ర దర్యాప్తు జరపాలి

మహిళల పట్ల కీచకంగా వ్యవహరిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్న న్యూ లైఫ్ ఆసుపత్రి తో పాటు ఆస్పత్రి నిర్వాహకుడు ఆర్ఎంపి మహమ్మద్ సమీర్ పై సమగ్ర విచారణ జరపాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మహిళ లు, మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. ఆస్పత్రిలో అనేక అక్రమాలు వెలుగు చూస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కానీ పోలీసు శాఖ అధికారులు కానీ పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికే అనేక పర్యాయాలు ఈ ఆస్పత్రి పై ఆరోపణలు వచ్చి పలుమార్లు సీజ్ చేసిన తిరిగి ఆసుపత్రిని కొందరు రాజకీయ నాయకుల పలుకుబడితో తెరిపించడం జరిగిందని ఇలాంటి అక్రమార్కులు, దుర్మార్గులు నిర్వహిస్తున్న ఆసుపత్రులను పట్టించుకోవాలని అధికారులను కోరారు.

అది ఆసుపత్రి యా... వ్యభిచార కూపమా అంటూ ప్రశ్నించారు,

న్యూ లైఫ్ ఆస్పత్రి పై గత కొన్నేళ్లుగా అనేక ఆరోపణలు వస్తున్న పట్టించుకోవడంలేదని పలువురు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇప్పటికే అనేకమంది ఈ ఆస్పత్రిలో ప్రాణాలు కోల్పోతే వారికి డబ్బుతో వెలకట్టి ఏలాంటి కేసులు కాకుండా చూసుకుంటున్నారని పలువురు విమర్శించారు. ఇటీవలే ఒక యువకుడికి సదరు ఆర్.ఎం.పి సమీర్ అతని ఫామ్ హౌస్ లో కిడ్నీ సంబంధిత వ్యాధికి నాటు వైద్యం చేసి అతని ఆరోగ్యం తీవ్రస్థాయిలో క్షీణించడానికి కారణం కాగా అతని కి కూడా కొందరు మధ్యవర్తుల సహాయంతో డబ్బులు ఇచ్చి పత్రాలు రాసుకుని తన ఆసుపత్రిని కాపాడుకున్నాడని పలువురు విమర్శించారు. ఒక మహిళను సంతానం కలగడానికి సమీర్ మాట్లాడిన తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉందని పలువురు తీవ్రస్థాయిలో విమర్శించారు. పిల్లలు కలగడానికి అనేక రకాల వైద్య సాంకేతికత ఉందని దాని ఆధారంగా పిల్లలు కలుగుతారా అని బాధిత మహిళ అడిగితే తనతో పాటు మరో ముగ్గురి స్నేహితుల వద్ద సంసారం చేస్తే కలుగుతారని నిర్లజ్జగా చెప్పడం బట్టి చూస్తే న్యూ లైఫ్ ఆసుపత్రిలో వైద్యం కంటే వ్యభిచారమే జరుగుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పలువురు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆ నలుగురు ఎవరో డాక్టర్ సమీర్ ను విచారించి పోలీసులు అధికారులు బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆస్పత్రిని మూయించిన సీఐ కనకయ్య గౌడ్

న్యూ లైఫ్ ఆసుపత్రి నిర్వాహకుడు ఆర్ఎంపి మహమ్మద్ సమీర్ ను అరెస్టు చేసి ఆసుపత్రిని సీజ్ చేయాలని ఆందోళన కారులు పట్టుబట్టడంతో సీఐ కనకయ్య వైద్యశాఖ అధికారులను సంప్రదించారు. డి ఎం హెచ్ ఓ అందుబాటులో లేరని అధికారులకు సమాచారం అందించి 24 గంటల్లో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి ఆసుపత్రిని మెడికల్ షాపును బంద్ చేయించారు. న్యూ లైఫ్ ఆసుపత్రి ఆర్.ఎం.పి సమీపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు న్యూ లైఫ్ ఆసుపత్రిని సీజ్ చేసి ఆర్ఎంపి సమీ పై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని వివిధ రాజకీయ పార్టీలు,



ప్రజాసంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టడమే కాకుండా రాష్ట్ర మహిళా కమిషన్, జాతీయ మహిళా కమిషన్ సభ్యుల కు ఫిర్యాదు చేసి వారిని నాగర్ కర్నూల్ కు రప్పించి ఈ దురాగతాలను బహిర్గతం చేస్తామని ఆందోళనకారులు హెచ్చరించారు. సీఐ కనకయ్య గౌడ్ హామీతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు జిల్లా జనరల్ సెక్రెటరీ ప్రమోద్ కుమార్, రాజేష్ రెడ్డి, లోహిత్ రెడ్డి, ఆంజనేయులు, ఎలిమి రాము, బొట్టు శ్రీను, శకుంతల, బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న. జిల్లా కమిటీ సభ్యుడు కృష్ణ

సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు అశోక్, రామయ్య, సురేష్

సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు వార్ల వెంకటయ్య, శివ, గోపి చారి,టిఆర్ఎస్ నాయకులు మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, లింగారెడ్డి,రెడ్డి సేవా సమితి సభ్యురాలు దొడ్ల ఇందుమతి, దొడ్ల రాధారెడ్డి, శకుంతల, నారాయణరెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## 10వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం (మున్సిపల్): పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని 10వ వార్డు కౌన్సిలర్ పద్మ అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో జరిగిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్ పరిసర ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా పండ్లు, వివిధ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తి గాలి లేనిదే బ్రతుకు లేదని, కాలుష్య నివారణ చేస్తూ, స్వచ్ఛమైన గాలి కావాలంటే మొక్కలను నాటాలని, తద్వారా పర్యావరణం పరిరక్షించబడుతుందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి మొక్కల యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సరోజ ,ఆర్పీలు బానోతు జానకి, మేడిపల్లి కవిత, శానిటేషన్ సిబ్బంది శాంత, స్వరూప, సందీప్, బాబా, సమైక్య గ్రూప్ సభ్యులు నాయకులు కన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు,పురుగు మందులు

# అధిక ధరలకు అమ్మకాలు చేస్తే చర్యలు తప్పవు..

## జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల



బయ్యారం,(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఫెర్టిలైజర్ షాపులను, పురుగుమందుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, మండల వ్యవసాయ అధికారి రాంజీ నాయక్ ఆధ్వర్యంలో గురువారం తనిఖీ చేయడం జరిగింది . కొత్తపేట గంధంపల్లి పంచాయతీ పరిధిలో కర్షక క్రాంతి ,దివ్య ఫెర్టిలైజర్ పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేసి వాటిలోని రిజిస్టర్లను ఇన్వాయిసులను, బిల్ బుక్ లను స్టాక్ బోర్డులను, ఓ ఫారంలను పరిశీలన





చేశారు .అదే విధంగా గోదాములను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ ఫెర్టిలైజర్స్ ఈ పాస్ మిషన్లలో స్టాకు వివరాలను ఫిజికల్ స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి విక్రయాలు చేయాలని సూచించారు.స్టాక్ వివరాలు సరి చేసుకోవాలని, అధిక ధరలకు ఎరువులను,పురుగుమందులను రైతులకు అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కర్షక్ క్రాంతి, మదీనా,దివ్య షాపులలో ఓ ఫామ్ లేనందున స్టాఫ్ సేల్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## రేషన్ బియ్యం అక్రమంగా నిలువ చేసినందుకు

# ఇద్దరు డీలర్ల పై కేసు నమోదు

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): బేతంపూడి, సులానగర్ రేషన్ దుకాణల వద్ద నియమాలను అతిక్రమించి అక్రమంగా ప్రజాపంపిణి వ్యవస్థ కి సంబంధించిన బియ్యం (36 క్వింటల్స్ ) ను నిల్వ ఉంచిన విషయంలో బేతంపూడి రేషన్ డీలర్ అంగోత్ సంతు లాల్ మీద సివిల్ సప్లయ్స్ అధికారి ఫిర్యాదు మేరకు టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై పి సురేష్ కేసు నమోదు చేయడం జరిగింది.

## ప్రసాద్ స్కీం కింద 25 కోట్లతో అన్నవరం దేవస్థానం అభివృద్ధి !

**అమరావతి,:** ప్రసాద్ స్కీం కింద 25 కోట్లతో అన్నవరం దేవస్థానం అభివృద్ధి చేస్తామని ప్రకటించారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్. 27న విజయవాడలో ప్రపంచ పర్యాటక దినోత్సవం ఉందని.. ఈ సంధర్భంగా వివిధ విభాగాల్లో అవార్డులు ప్రదానం చేస్తామని తెలిపారు. ఏపీలో టూరిజనికి పెద్దపీట వేస్తున్నామని గత వైసిపి ప్రభుత్వం టూరిజన్ని పూర్తిగా నాశనం చేసిందని ఫైర్అయ్యారు. అక్టోబర్ 15న కేంద్రానికి టూరిజం డెవలప్మెంట్ కు నివేదిక అందిస్తామని.. 250 కోట్లు కేటాయించడానికి కేంద్రం ముందుకు వచ్చిందని తెలిపారు. శ్రీశైలం టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తామని.. అఖండ గోదావరి టూరిజం ప్రాజెక్టు తెస్తున్నాని ప్రకటించారు.బాపట్లలో బీచ్ డెవలప్మెంట్ చేయబోతున్నాం సంగమేశ్వర ప్రాజెక్టును టూరిజం కారిడార్ గా చేస్తామన్నారు. ఎకో టూరిజం ఇందులో ప్రాధాన్యం ఇస్తామని.. పర్యాటకులు టూరిజం కేంద్రాల్లో మూడు, నాలుగు రోజులు ఆహ్లాదకరంగా గడిపేందుకు మౌలిక వసతులు పెంచుతున్నామని వివరించారు. గత ప్రభుత్వం కేవలం ఆరోపణకు విమర్శలకు తప్ప టూరిజం అభివృద్ధి చేయలేదన్నారు. అరకు, లంబసింగి, బొర్రకవేస్ లను ఆభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

# మెడికల్ కళాశాల తెచ్చిన మాపై నిర్బందమా..?



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): అక్రమ అరెస్ట్ లను ఖండిస్తున్నాం.. పరిపాలన చేతకాక,వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అక్రమ అరెస్ట్ ల డ్రామాలు అంటూ మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ అరెస్ట్ లపై నల్లబెల్లిలోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి ని స్థానిక పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు గార్ల సహాకరంతో నేను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో ప్రజలు,బీఆర్ఎస్ పార్టీ కోరిక మేరకు వరంగల్ జిల్లాకు సంబందించిన జిల్లా స్థాయి ఆసుపత్రి నర్సంపేటకు కావాలని కోరటం జరిగింది.. ప్రజలకు నాణ్యమైన వైద్యం కోసం ముందు చూపుతో ఆనాడే జిల్లా ఆసుపత్రి తీసుకురావటం జరిగింది. ప్రభుత్వానికి స్థలాన్నిచ్చి 183 కోట్ల రూపాయల మంజూరీ తీసుకొచ్చి,టెండర్లు పిలిచి,భూ యజమానులతో సమన్వయం



చేసుకుని,వారి కుటుంబాలకు ఉద్యోగ ఉపాది కల్పిస్తామని మాట ఇచ్చి నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది. దూరదృష్టితో ఆలోచించాం కాబట్టే ఇంతటి విజయం సాదించాం..జిల్లా ఆసుపత్రి ఉంటే మెడికల్ కళాశాల వస్తుందనే ఆలోచనలు ఫలించాయి.. జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ గారి ఆలోచనతో వరంగల్ జిల్లాకు సంబందించిన మెడికల్ కళాశాల నర్సంపేటకు రావాలని,అందుకు ముందస్తు అన్ని రకాల వసతులతో కూడిన పీజి ,జిల్లా ఆసుపత్రి నిర్మితమై ఉంది కాబట్టి మెడికల్ కళాశాల ఇవ్వాలని ఆనాడు కోరటం జరిగింది. నా కల నెరవేరింది.మెడికల్ కళాశాల మంజూరీ వచ్చింది.పూర్తి అయ్యింది..ప్రభుత్వాలు మారినా పాలన నిరంతరం అయింది.. అన్ని రకాల అనుమతులతో కూడిన మెడికల్ కళాశాల ఈ రోజు ప్రారంభించడం నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు దక్కిన అరుదైన గౌరవంగా బీఆర్ఎస్ పార్టీ బావిస్తుంది.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడపడం రాక,వాళ్ళు చేసిందేమి లేక వాళ్ళ ఫెయిల్యూర్స్ ను ప్రజలు గ్రహిస్తున్నారనే ఉద్దేశ్యంతో అర్థరాత్రి అక్రమ అరెస్ట్ లకు తెరలేపింది నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిదులను,నాయకులను,కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో బందించారు..కొందరిని పక్క నియోజకవర్గ పోలీస్ స్టేషన్లలో బందించారు..ఈ నిర్బందకాండ ను తీవ్రంగా ఖండిస్తున్నాం.. మెడికల్ కళాశాలకు కర్త,కర్మ,క్రియ నేను..నల్లబెల్లిలో నా ఇంట్లో ఉన్న నన్ను పోలీసులు గృహనిర్భందం చేయడం హేయనీయం.. జిల్లా ఆసుపత్రి రావటం ,మెడికల్ కళాశాల పూర్తవటం తాను దానికి ఆద్యుడనైనప్పటికి ప్రభుత్వం మారినా మెడికల్ కళాశాల కోసం ఉత్సవాలు జరిపాం,స్వాగతించాం.. ఎక్కడా బీఆర్ఎస్ పార్టీ నిరసన తెలపలేదు.మేమే పండుగ వాతావరణానికి పిలుపునిచ్చాక,శుభాకాంక్షలు తెలిపిన తర్వాత మమ్మల్ని అక్రమంగా ఎందుకు నిర్బందించి అవమానిస్తున్నారో కాంగ్రెస్ మంత్రులు సమాదానం చెప్పాలి..కాంగ్రెస్ కుట్రలకు తెరలేపిందనటానికి ఇది నిదర్శనం నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా లేఖ రాయటం జరిగింది.. మేం తెచ్చిన పథకాలు,నిదులు నిల్వ ఉండి వృదాగా పోతున్నాయి,మెడికల్ కళాశాలకు సంబందించి 100 కోట్ల నిదులు మాత్రమే ఖర్చు అయ్యాయి.ఇంకా 183 కోట్లు ఇతర పనుల కోసం టెండర్లు పిలవాల్సి ఉంది.50 సీట్లతో కూడిన మెడికల్ కళాశాలకు మాత్రమే మెడికల్ కౌన్సిల్ అనుమతి ఇచ్చింది..భవిష్యత్ లో 150 సీట్లకు అనుమతి వస్తుంది..నర్సంపేటలో రోడ్లు రద్దవుతున్నయ్,అనేక రకమైన అభివృద్ది పనులు రద్దవుతున్నయ్.ఈ నియోజకవర్గానికి వచ్చి నియోజకవర్గం అభివృద్దిపై దృష్టిపెట్టండి,సమీక్ష జరపండి అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బహిరంగ లేఖ రాయటం జరిగింది..

## రాజకీయాలకు సమయం కాదు నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యం అని ప్రకటించడం జరిగింది..

ఎవరూ ఏ పిలుపునివ్వలేదు,రాజకీయాల గురించి మాట్లాడలేదు.విమర్శ కూడా చేయలేదు..ఏ కారణం చేత అరెస్ట్ లు,నిర్బందాలు చేసారో వారు సమాదానం చెప్పాలి.బీఆర్ఎస్ పార్టీ ఆశీర్వాదంతో వచ్చిన మెడికల్ కళాశాల,జిల్లా ఆసుపత్రి నిర్మాణం..దానికోసం గొప్ప సహాయం చేసిన వ్యాపారవెత్త దొడ్డా మోహన్ రావు గారు, త్యాగాలు చేసిన రైతుల కుటుంబాలను గౌరవించుకోవాల్సిన పండుగ ఈ రోజు,ఈ ప్రాంతంలో సేవలందించిన వైద్యులను సన్మానించుకునే సందర్భం ఇది రాష్ట్రంలోనే అన్ని రకాల విద్యాసంస్థలు ఉన్న ఏకైక నియోజకవర్గంగా నర్సంపేటను తీర్చిదిద్దాం..ఈ ప్రాంత విద్యకు సహకరించిన,మేదావులను సన్మానించుకోవాల్సిన సందర్భం ఇది..అవి మరచి మెడికల్ కళాశాల తెచ్చిన మా పార్టీ ప్రతినిదులను ఎందుకు అరెస్ట్ చేసారో మంత్రులు సమాదానం చెప్పాలి అని ఆయన అన్నారు 5 ఏండ్లలో నియోజకవర్గం ప్రశాంతంగా ఉంది.నిర్బంద రాజకీయాలు,కక్ష రాజకీయాలు మేమేనాడు చేయలేదు..మార్పులో బాగంగా నిర్బంధ పాలనకు తెరతీసింది కాంగ్రెస్ ప్రభుత్వం..ప్రజాపాలన పేరుతో జరుగుతున్న అక్రమ నిర్బందాలు,గాడితప్పిన పాలనపై ప్రజలు బుద్ది చెప్పాలి అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ మాజీ ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప విజన్ ఉన్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి!

## -: చైర్మన్ ఆనంద్ మహేంద్ర

హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, కీలక నిర్ణయం తీసుకున్నారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 100 కోట్ల నిధులు కేటాయి స్తున్నట్లు ప్రకటించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డు గురువారం సమావేశం జరిగింది. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డు సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో యూనివర్సిటీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా, మంత్రి శ్రీధర్ బాబు, కో-చైర్మన్ శ్రీనిరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ యంగ్ ఇండి యా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించిన కీలక అంశా లను పారిశ్రామికవేత్తలకు అధికారులు వివరించారు. ఈ



సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్కిల్స్ యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటుకు కార్పొ రేట్లు ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ తమకు తోచి న విధంగా యూనివర్సిటీకి సహాయం అందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి ప్రపంచ స్థాయిలో నైపుణ్యాలు కలిగిన యువతను అంది ంచాలన్న తన ఆలోచనను వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపా దనను తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూని వర్సిటీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా స్వాగతించారు. తెలంగాణ యువతకు నైపుణ్యాలు అందించాలన్న ఈ మహత్తర ఆలోచనను నేరవేర్చడంలో భాగస్వా మ్యం అవ్వడం గర్వంగా ఉంది అన్నారు. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి గొప్ప విజన్ ఉన్న నాయకు డని కొనియాడారు. ఆయన విజన్‌ను నమ్మి, యూనివ ర్సిటీ బోర్డు చైర్మన్ పదవిని సంతోషంగా స్వీకరించాను అని తెలిపారు. ఈ సమావే శంలో ఈ ఏడాదిలో ప్రారం భించనున్న పలు కోర్సుల వివరాలను పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరిశ్రమ ప్రతినిధులు యూనివర్సిటీ అభివృద్ధి పట్ల పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
శుక్రవారం - 20 - సెప్టెంబర్ - 2024

# నర్సంపేటలో ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను ప్రారంభించిన మంత్రులు

## ఇక సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా






నర్సంపేట(గౌతమ్ న్యూస్): అత్యవసర సమయాల్లో హైదరాబాద్ వెళ్లనవసరం లేకుండా వరంగల్ జిల్లాలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. గురువారం వరంగల్ జిల్లా లో 183 కోట్ల




రూపాయల వ్యయంతో నిర్మించిన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి. సిలారపు దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ లతో కలసి ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ రాంచంద్రు నాయక్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు డాక్టర్ మురళి నాయక్, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామి రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, డిఎంఈ వాణి, ప్రజాప్రతినిధులు,కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగాకళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళ క్యాంటీన్ ను మంత్రులు ప్రారంభించి, తయారుచేసిన వివిధ రకాల చిరుతిండ్ల రుచులు చూసారు.

**కళాశాల ప్రాంగణంలో మంత్రులు మొక్కలు నాటారు.**

రూ 2 కోట్ల విలువైన బ్యాంకు లింకేజి చెక్కును మంత్రులు15 స్వయం సహాయక సంఘాలకు అందజేశారు. నర్సంపేట మండలంలోని రాజుపేట లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్డిఎఫ్ నిధుల కింద రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే బంజారా భవన్ నిర్మాణ పనులకు మంత్రులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర నరసింహ, కొండ సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లు శంకుస్థాపన చేశారు. నర్సంపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో అమృత్ 2.0 పథకం కింద రెండు కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే 600 కే ఎల్ ఈ ఎల్ ఎస్ ఆర్ నిర్మాణం మరియు అంతర్గత పైప్ లైన్లు పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఏ ప్రభుత్వానికైనా మొదటి ప్రాధాన్యంగా విద్య, వైద్యం అయి ఉండాలి. అవి అమలుపరిచే దిశగా మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. నర్సంపేట వైద్య కళాశాల ఆసుపత్రిని 183 కోట్ల నిర్మాణ వ్యయంతో ప్రారంభించుకుంటున్నాం. గత ప్రభుత్వం కేవలం ఎన్నికల హామీగా మాత్రమే ఇచ్చిన ఈ వైద్య కళాశాల మరియు ఆసుపత్రిని నేడు మా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి, ఆచరణలో నిజం చేసి చూపిందన్నారు. మెడికల్ కళాశాల 50 సీట్లతో సంపూర్ణంగా వైద్య సేవలకు ఈ ప్రాంతవాసులు వినియోగించుకునేలాగా అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు జిల్లావాసులు అత్యవసర సమయంలో హైదరాబాద్ వెళ్లే అవసరం లేకుండా అత్యాధునిక అంబులెన్సులు, ట్రామా సెంటర్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ సెంటర్, ఐ వి ఎఫ్ సెంటర్, పీడియాట్రిక్ సెంటర్ మరియు క్యాన్సర్ సెంటర్ లాంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలన్నీ రానున్న రోజుల్లో వరంగల్ కు తీసుకువచ్చి వరంగల్ ను హెల్త్ హబ్ గా మారుస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల వైద్య ప్రొఫెసర్లు,అసిస్టెంట్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ల ఖాళీలు భర్తీ చేశామని వెల్లడించారు. త్వరలో వరంగల్ లో రూ 30 కొట్లతో కాన్సర్ ట్రామ సెంటర్ ఏర్పాటు చేస్తామని అన్నారు. అలాగే 7వేల మంది కి నర్సింగ్ పోస్టులు ఇచ్చి, త్వరలో ఇంకో 2500 మందికి పోస్టింగ్ ఇచ్చే దిశగా నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు.సామాన్య ప్రజలకు ఎక్కడి నుంచైనా 20 నుంచి 45 నిమిషాల్లో వైద్య చికిత్స అందే విధంగా ప్రాథమిక, ఏరియా మరియు డిస్టిక్ హాస్పిటల్ ను నిర్మించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సామాన్య ప్రజలకు వైద్యం అందుబాటులోకి వచ్చే విధంగా 108, 104,102 ఆరోగ్యశ్రీ ట్రస్టు లాంటి కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. అలాగే 2004 నుండి ఇప్పటివరకు ట్రీట్మెంట్ ప్రొసీజర్ చార్జెస్ గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచలేదు. కానీ మా ప్రభుత్వం ఏర్పాటు కాగానే 40 శాతం పెంచింది. దానికోసం 4,000 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు చేశామన్నారు. యాక్సిడెంట్లు జరిగిన ఒక గంట (గోల్డెన్ అవర్) లో వైద్యం అందించే విధంగా తెలంగాణ వ్యాప్తంగా ట్రామా సెంటర్లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు త్వరలో కొత్తగా 2000 కోట్లతో 31 రాల్లో ఉస్మానియా ఆసుపత్రిని కొత్తగా నిర్మించబోతున్నామని తెలిపారు. అనంతరం రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యా రంగాలకు పెద్ద పీట వేస్తున్నదని అన్నారు. 160 పడకల జిల్లా ఆసుపత్రిని, ఆసుపత్రి ప్రారంభించడం జరిగిందని, మెడికల్ కళాశాలలో మొదటి బ్యాచ్ లో 50 మంది అడ్మిషన్లు అయినాయని, త్వరలో వైద్య తరగతులు ప్రారంభమవుతాయని అన్నారు. కళాశాలకు కావలసిన అన్ని ఫ్యాకల్టీ లను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా చేస్తున్నదని అన్నారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్యక్రమంలో నిరుపేదలకు 10 లక్షలు వైద్య ఖర్చులకోసం ఉచితంగా ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు వేసి సుమారు 657 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే ప్రభుత్వ పారహశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు, విద్య పట్ల ఈ ప్రభుత్వం చిత్తశుద్ధి ఎలా ఉందో ఈ విద్య సంవత్సం నుండి మీరు గమనిస్తున్నారని అన్నారు. 199 నియోజక వర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మించాలని ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ 100 నుండి రూ.110 కోట్లు తో 25 ఎకరాలలో అన్ని కులాలకు,అన్ని వర్గాల సంబంధించిన వారిని హాస్టల్స్,స్కూల్స్ లతో ఇంటిక్రెటీటెడ్ స్కూళ్లలో ఉండే విధంగా అతి కొద్ది రోజుల్లోనే రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఎంతో గొప్పగా






ప్రచారం చేసుకున్న మిషన్ భగీరథలో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయని, 46 వేల కోట్ల రూపాయల ఈ ప్రాజెక్టులో 15 వేల నుండి 20 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిషన్ భగీరథపై సర్వే నిర్వహించగా 53 శాతం ఇండ్లకు మంచినీరు అందడం లేదని భయంకరమైన విషయాలు వెలుగు చూసాయని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రజలకోసం చేసినట్టుగా లేదని, వారి జేబులు నింపుకోవడానికి చేసినట్టుగా ఉందని విమర్శించారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేసి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామని ప్రకటించారు. గత పదేండ్లలో ఎన్నడూ లేని విధంగా వ్యవసాయానికి బడ్జెట్ లో రూ.72 వేల కోట్లు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానిది. 27 రోజుల్లో 23 లక్షల మందికి రూ. 18 వేల కోట్ల రైతు రుణాలను రద్దు చేశామని సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు రుణమాఫీ ప్రయోజనం అందలేదని వీలైనంత త్వరలో వాటిని పరిష్కరించి ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి రైతన్నకు రుణమాఫీ చేస్తామని, అన్న మాట ప్రకారం 31 వేల కోట్ల రూపాయలకి ఇంకా కావాలంటే రెండు మూడు వందల కోట్లు ఎక్కువైనా పర్వాలేదు అర్హులైన ప్రతి రైతన్నకి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో రెండు లక్షల రూపాయలు వరకు రుణమాఫీ చేసి తీరుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు వేరు వేరుగా అందించబోతున్నామని ప్రకటించారు. మరి కొద్ది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేయబోతున్నామని ప్రకటించారు. ఈ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదలకు వైద్యం అందించే దిశగా ఒక మారుమూల ప్రాంతంలో మెడికల్ కాలేజీని ప్రభుత్వం తరపున ప్రారంబించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. గతంలో వైద్యాన్ని పట్టించుకునేవారు కాదు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 104,108 సర్వీసులు తెచ్చి ఎంతో మంది నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపి అదే స్ఫూర్తితో రేవంత్ రెడ్డి వైద్య, విద్య,అభివృద్ధి, సంక్షేమం పైన దృష్టి పెట్టారన్నారు. మహిళలు సాధికారత తో స్త్రీ శక్తి మహిళా క్యాంటీన్ ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. మహిళల ను ఆర్థిక సాధికారత తో ముందుకు తీసుకు వెళుతున్న ఘనత మన ముఖ్యమంత్రిదేనని అన్నారు. వరంగల్ ఎంజీఎం లో ఖమ్మం నుండి కుండా వైద్య సదుపాయాల కోసం వరంగల్ కి వస్తున్నారని, గత ప్రభుత్వం ఎంజీఎం ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన ఆసుపత్రిని చూసినట్లయితే పకృతి పరవశించేలా ఒక మంచి వాతావరణం లో హాస్పిటల్ నిర్మించడం వలన రోగులకు ఎంతో మనశ్శాంతిగా ఉంటుందని రోగాన్ని కూడా నిర్మూలించుకోగలిగిన శక్తి సామర్థ్యాలు ఒక రోగికి వాతావరణం కల్పిస్తుందని వారన్నారు. మహిళలకి ఉచిత బస్సును గ్రామీణ ప్రాంతాల ప్రజలు వారి వృత్తి రీత్యా అనారోగ్య రీత్యా అవసరాల నిమిత్తం ఈ ఫ్రీ బస్సును వినియోగిస్తున్నారని తెలిపారు. నిరుపేద ప్రజలకు అన్ని విధాల ఆదుకునే విధంగా ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అందుకు అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులుగా మేము ముందుండి ఈ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి ప్రజలకి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,జిల్లా,మండల స్థాయి అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భవన్ ముందు బారికేడ్లు.. ఏం జరుగుతోంది..!



**హైదరాబాద్, :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రగతి భవన్ పేరును ప్రజాభవన్ గా మార్చారు. అలాగే ప్రజాభవన్ ముందు ఉన్న కంచెలను తొలగించారు. ఇది గొప్ప మార్పుగా చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు అదే ప్రజా భవన్ ముందు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో మళ్లీ కంచెలు వచ్చాయని సోషల్ మీడియాలో చర్చలు జరుగుతోన్నాయి. రుణ మాఫీ చేయాలని బీఆర్ఎస్, రైతు సంఘాలు చలో ప్రజా భవన్ కు పిలుపు నిచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రజా భవన్ వద్ద పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఎలాంటి ఘటనలు జరగకుండా చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా భవన్ ముందు బారికేడ్లు ఏర్పాటు చేశారు. మరోవైపు చలో ప్రజా భవన్ కు రాకుండా బీఆర్ఎస్ నేతలు, రైతు సంఘాల నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు. గతం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ రైతులకు పలు హామీలు ఇచ్చింది. ఇందులో రూ.2 లక్షల రుణ మాఫీ, రైతు భరోసా, వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించింది. ఆ తర్వాత కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. దీంతో రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేయాలని డిమాండ్ పెరిగింది. దీంతో రైతులకు రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేయాలంటే రూ.31 వేల కోట్లు అవసరం అని తేల్చారు. ఆగస్ట్ 15 లోపు రుణ మాఫీ చేస్తామని ప్రకటించారు. మూడు దశల్లో రుణ మాఫీ చేశారు. అయితే చాలా మంది రైతులకు ఇంతవరకు రు ప్రభుత్వం కేవలం రూ.18 వేల కోట్లు మాత్రమే ఇచ్చినణ మాఫీ కాలేదు.ట్లు రైతు సంఘాలు చెబుతున్నాయి. మిగతా వారికి రుణ మాఫీ చేయమంటే చేయడం లేదని.. అందుకే చలో ప్రజా భవన్ కు పిలుపునిచ్చిట్లు చెబుతన్నారు. ఇప్పటికీ అన్నదాతలకు రుణ మాఫీ చేయకుంటే కాంగ్రెస్ ను ఎవరూ కూడా నమ్మరని అంటున్నారు. కాగా రైతు భరోసా కూడా ఇవ్వడం లేదని రైతు సంఘాలు మండి పడుతున్నాయి.

## 'బీఆర్ఎస్ ఆఫీసును కూల్చేయడం పాపమే అవుతుంది'




నల్లగొండ: పార్టీ ఆఫీసు నిర్మాణం విషయంలో బీఆర్ఎస్‌కు ఒక న్యాయం మిగతా పార్టీలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు గులాబీ పార్టీ నేతలు. నల్లగొండలో బీఆర్ఎస్ ఆఫీసును కూల్చివేయాలని కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో పార్టీ నేతలు స్పందించారు.

ఇది కాంగ్రెస్ కుట్రలో భాగమని తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

తాజాగా నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మేము ఏ పార్టీ ఆఫీసు జోలికి వెళ్లలేదు. తెలంగాణలో ఏ పార్టీ ఆఫీసుకు అనుమతులు లేవు. నిబంధనల ప్రకారమే లీజుకు తీసుకుని అనుమతి కోసం దరఖాస్తు చేశాం. 5800 గజాల్లో పార్టీ ఆఫీసు నిర్మాణం కోసం దరఖాస్తు పెట్టుకున్నాం. 2019లో ఆఫీసు నిర్మాణం చేపట్టి 2020లో పూర్తి చేశాం. నిర్మాణంపై మేము దరఖాస్తు చేసుకున్నా అనుమతి ఇవ్వలేదు. ఆనాటి కమిషనర్ ఆఫీసు నిర్మించుకోమని చెప్తేనే మేము ముందుకు వెళ్లాం. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కావాలనే ఆఫీసును కూల్చేస్తా అని మాట్లాడారు. కోమటిరెడ్డికి చట్టమేమీ చుట్టం కాదు. మాకు న్యాయం జరుగుతుందనుకుంటే అన్యాయం జరిగింది. కోర్టు తీర్పుపై మరో కోర్టును ఆశ్రయిస్తాం. కోమటిరెడ్డి ఎన్ని కుట్రలు చేసినా ఫలించవు. ఆఫీసు భవనాన్ని ప్రజలు, ప్రభుత్వ అవసరాల కోసం ఉపయోగిస్తామంటే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. బీఆర్ఎస్ కార్యాలయం కూలిస్తే ఏం వస్తుంది. ఒకసారి కూలిస్తే అనుమతులు తీసుకుని నాలుగింతల నిర్మాణం చేస్తాం. మీలా మాకు కూల్చడం తెలియదు. నిలబెట్టడం మాత్రమే తెలుసు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ఒక న్యాయం మిగతా పార్టీలకు మరో న్యాయమా?. మిగతా పార్టీల కార్యాలయాలకి కూడా అనుమతులు లేవు. వాటిని కూల్చే దమ్ము మంత్రి కోమటిరెడ్డికి ఉందా?. పార్టీ ఆఫీసును కూల్చడానికి అధికారులు కాకుండా కోమటిరెడ్డి అనుచరులు వస్తున్నారు. వారే జేసీబీలు తీసుకువస్తున్నారు. కేసీఆర్ హయాంలో నల్లగొండలో రూ.374 కోట్ల పనులు జరిగాయి. మరి వాటి సంగతేంటి? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఆఫీసును కూల్చివేయడం పాపమే అవుతుంది. మాజీ జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ ఆఫీసు విషయంలో కోర్టు తీర్పుపై పైన కోర్టుకు వెళ్తాం. కోర్టు ఆర్డర్ కాపీ రాకముందే కాంగ్రెస్ నేతలు అత్యుత్సాహం చూపిస్తున్నారు. ప్రతిపక్షాలు కూడా దీనిపై స్పందించాలి. దీనిపై మేము పైన కోర్టుకు వెళ్లే వరకు కూల్చివేతలు ఆపాలన్నారు. మరో బీఆర్ఎస్ నేత చెరుకు సధాకర్ మాట్లాడుతూ..'బీజేపీ బుల్డోజర్ సంస్కృతిని కాంగ్రెస్ అమలు చేస్తోంది. బుల్డోజర్ సంస్కృతిని కోర్టు సమర్థించడం బాధాకరం. విదేశాలకు వెళ్లి వచ్చే లోపు కూలగొట్టాలని మంత్రి అనడం ఏంటి?. ఒక కోర్టు ఇచ్చిన తీర్పును మరో కోర్టు తప్పుబట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కాంగ్రెస్‌కు విజ్ఞత ఉంటే ఇలాంటి పనులు చేయదు. కూలగొడుతాం అంటే చేతులు ముడుచుకొని కూర్చోం' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## జమ్మూ కాశ్మీర్ యువత బుక్స్, పెన్స్ తీసుకెళ్తుంది.. రాళ్లు కాదు



న్యూఢిల్లీ: జమ్మూ కాశ్మీర్ ఎన్నికల ఫేజ్-1లో రికార్డు స్థాయిలో 60.21 ఓటింగ్ నమోదైందని ప్రధాని నరేంద్ర మోడీ ఈరోజు (గురువారం) ప్రశంసించారు. అలాగే, కాశ్మీర్ లో 50వేల మంది డ్రాప్ అవుట్ విద్యార్థులను తిరిగి స్కూళ్లకు తీసుకొచ్చామని ఆయన పేర్కొన్నారు. తాజాగా శ్రీనగర్ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడుతూ.. కాశ్మీర్ ను దోచుకోవడం తమ జన్మహక్కు అన్నట్లు ఆ మూడు కుటుంబాలు ప్రవర్తించాయన్నారు. కాశ్మీర్ యువత చేతిలో ఇప్పుడు రాళ్లు కాదు.. పుస్తకాలు, పెన్నులు కనిపిస్తున్నాయని చెప్పారు. కాశ్మీర్ లో ఉపాధి అవకాశాలు కనబడుతున్నాయి. ఎయిమ్స్, ఐఐటి లాంటి న్యూస్ ఇప్పుడు కాశ్మీర్ లో వినిపిస్తుంది.. గతంలో లాల్ చౌక్ దగ్గర ఉగ్రదాడులు జరుగుతుండె.. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. అలాగే, జమ్మూ అండ్ కాశ్మీర్ లో ఉన్న స్కూళ్లను కూడా ఉగ్రవాదులు టార్గెట్ చేశారంటే.. వారు ఎంత ద్వేషంతో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఆ మూడు పార్టీలు స్టూడెంట్స్ చేతికి రాళ్లు ఇచ్చేవి అని ఆరోపించారు. తొలి విడత ఎన్నికల్లో కాశ్మీర్ ప్రజలు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పుకొచ్చారు.


## జెమిలి ఎన్నికలు.. మంచి ఆశయంతో ఉన్నాం..



**అమరావతి,:** జెమిలి ఎన్నికలపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ జెమిలి ఎన్నికలకు సిఫార్సు చేయడాన్ని అభినందించారు. జెమిలి ఎన్నికలపై పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉందన్నారు. దీని వలన పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల తర్వాత వంద రోజులకు స్థానిక ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్కసారి ఎన్నికలు జరగడం వలన కోడ్ ఆఫ్ కాంటాక్ట్ అమలులోకి వచ్చి అభివృద్ధికి అవరోధం ఏర్పడుతుందన్నారు. అభివృద్ధికి అవరోధం లేకుండా ఉండేందుకే జమిలి ఎన్నికలు ఎంతో ఉపయోగంగా పేర్కొన్నారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు అయిపోతేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. జెమిలి ఎన్నికలపై మంచి ఆశయంతో ఉన్నామని అన్నారు. దేశ మంచిని దృష్టిలో పెట్టుకుని జెమిలి ఎన్నికలపై కాంగ్రెస్ ఆలోచన చేయాలని అభ్యర్థన చేశారు. విదేశాలకు వెళ్లి కాంగ్రెస్ దేశ గౌరవాన్ని భంగం చేస్తుందని మండిపడ్డారు దగ్గుబాటి పురంధేశ్వరి.. కాగా, జమిలి ఎన్నికలకు మరో ముందడుగు పడింది.. వన్ నేషన్-వన్ ఎలక్షన్ ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.. రాజ్‌నాథ్ కోవింద్ కమిటీ నివేదికకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం విదితమే.. శీతాకాల సమావేశాల్లో పార్లమెంట్ ముందుకు బిల్లు తీసుకొచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోన్న విషయం విదితమే.

# ఆయిల్‌పామ్ రైతుల ఖుషీ

- క్రూడ్ పామాయిల్‌పై 20 శాతం దిగుమతి సుంకం విధించిన కేంద్రం
- కేంద్రం నిర్ణయంతో ఆయిల్‌పామ్ గెలల టన్ను ధర రూ.13,950 నుంచి రూ.16 వేలకు పెరిగే అవకాశం
- వైఎస్ జగన్ హయాంలో గెలల ధర రూ.24 వేలు
- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో2022లో దిగుమతి సుంకం ఎత్తేసిన కేంద్రం
- ఫలితంగా భారీగా ధర పడిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులు
- రైతులకు బాసటగా కేంద్రానికి లేఖలు రాసిన వైఎస్ జగన్ ప్రభుత్వం
- దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించడంతో రైతుల్లో ఆనందం



అమరావతి: ఆయిల్‌పామ్ ధరలు పతనమవుతున్న దశలో కేంద్రం తీసుకున్న నిర్ణయం రైతులకు ఊరటనిస్తోంది. మూడేళ్ల తర్వాత క్రూడ్ పామాయిల్ (సీపీవో)పై ఇకనుంచి 20 శాతం దిగుమతి సుంకం వసూలు చేస్తామని కేంద్రం ప్రకటించడంతో ఆయిల్‌పామ్ రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా సుమారు 45 శాతం మంది పామాయిల్‌నే వంటనూనెగా వినియోగిస్తుండగా.. మన దేశంలో ఉత్పత్తి అయ్యేది స్వల్పమే. దేశీయ అవసరాలు తీర్చేందుకు నెలకు సుమారు 6,84,000 టన్నుల పామాయిల్‌ను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. 2022కు ముందు క్రూడ్ పామాయిల్‌పై 49 శాతం దిగుమతి సుంకం ఉండేది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని పూర్తిగా ఎత్తివేయడంతో ధరలు పడిపోయాయి. దీంతో ఆయిల్‌పామ్ తోటలను సాగు చేసే రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సి వచ్చింది.

### సాగు, దిగుబడుల్లో నంబర్ వన్‌గా ఎదిగిన ఏపీ

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా గడచిన ఐదేళ్లలో ఆయిల్‌పామ్ సాగు, దిగుబడుల్లో ఆంధ్రప్రదేశ్‌లో అగ్రస్థానం సాధించి దేశంలోనే నంబర్ వన్‌గా ఎదిగింది. క్రమం తప్పకుండా ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో(ఓఈఆర్)ను ప్రకటించడంతో ఓ దశలో ఫ్రెష్ ఫ్రూట్ బెంచ్ (ఎఫ్ఎఫ్‌బీ)కు టన్ను రూ.24 వేల వరకు పొందిన ఆయిల్‌పామ్ రైతులు.. 2022లో దిగుమతి సుంకాన్ని ఎత్తివేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంతో సాగుదారులు ఒక్కసారిగా కుదేలయ్యారు. ఈ నేపథ్యంలో పెట్టుబడి ఖర్చులకు అనుగుణంగా ఉప ఉత్పత్తుల (గింజల) విలువను చేరుస్తూ వయబిలిటీ ధరను సవరిస్తూ రైతుకు లాభదాయకమైన ధరను ప్రకటించాలని, దిగుమతి సుంకాన్ని తక్షణమే పునరుద్ధరించాలంటూ ఆయిల్‌పామ్ రైతులు ఉద్యమబాట పట్టారు. వీరికి బాసటగా నిలిచిన వైఎస్ జగన్ పలుమార్లు లేఖలు రాయడం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఇటీవల రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను జాతీయ ఆయిల్‌పామ్ రైతుల సంఘ ప్రతినిధులు కలిసి కేంద్రం ఆదుకోకపోతే ఆయిల్‌పామ్ సాగుదారులు సంక్షోభంలో కూరుకుపోతారనే విషయాన్ని వివరించారు. గతంలో సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం చేసిన కృషి, ఆయిల్‌పామ్ రైతులు ఆందోళన ఫలించడంతో ఎట్టకేలకు సీపీవోపై దిగుమతి సుంకాన్ని పునరుద్ధరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టన్ను రూ.13,950 పలుకుతున్న ఆయిల్‌పామ్ గెలల ధర కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయంతో టన్ను రూ.16 వేలకు పెరిగే అవకాశాలు ఉన్నాయి.

### కనీసం రూ.20 వేలు ఉండాల్సిందే


పెరిగిన ఎరువుల ధరలు, పెట్టుబడి ఖర్చుల నేపథ్యంలో టన్నుకు రూ.20 వేలు వస్తే కానీ ఆయిల్‌పామ్ రైతులకు గిట్టుబాటు కాని పరిస్థితి. దిగుమతి సుంకం పునరుద్ధరించిన కేంద్రం వయబిలిటీ ధరను కూడా సవరించి, డైనమిక్ డ్యూటీ మెకానిజం ఏర్పాటు చేయాలి. దిగుమతి సుంకాన్ని పునరుద్దరించిన కేంద్రానికి రుణపడి ఉంటాం. – బొబ్బ వీరరాఘవరావు, అధ్యక్షుడు, ఏపీ ఆయిల్‌పామ్ రైతుల సంక్షేమ సంఘం

### ఆయిల్‌పామ్ రైతులకు ఊరట

కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సంక్షోభంలో ఉన్న ఆయిల్‌పామ్ రైతులకు ఎంతో ఊరటనిస్తుంది. రైతు అభ్యర్థన పట్ల సానుకూలంగా స్పందించి దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించేందుకు సహకరించిన కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఆయిల్‌పామ్ రైతుల తరపున కృతజ్ఞతలు. క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకం విధించడం వల్ల దేశీయంగా ఆయిల్‌పామ్ సాగు మరింత విస్తరించేందుకు దోహద పడుతుంది.

## 'చంద్రయాన్-4'కు ఆమోదం తెలియజేసిన కేంద్ర కేబినెట్

# అంతరిక్షంలో మన జైత్రయాత్ర




న్యూఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనల్లో మరో ముందడుగు పడింది. అంతరిక్ష రంగంలో భారత్ జైత్రయాత్రకు మార్గం సుగమమైంది. ఈ దిశగా పలు కీలక కార్యక్రమాలకు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపింది. చందమామపైకి భారత వ్యోమగాములను పంపించి, అక్కడ నమూనాలు సేకరించి, క్షేమంగా వెనక్కి తీసుకురావడానికి ఉద్దేశించిన చంద్రయాన్-4 మిషన్‌కు ఆమోద ముద్రవేసింది. వ్యోమగాములను పంపించడానికి అవసరమైన సాంకేతికత పరిజ్ఞానాన్ని, వ్యూహాలను ఈ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేస్తారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.2,104.06 కోట్లు ఖర్చు చేయబోతోంది. చంద్రయాన్-4 స్పేస్‌క్రాఫ్ట్ అభివృద్ధి, లాంచింగ్ బాధ్యతను ఇస్రోకు అప్పగించబోతున్నారు. ఈ నూతన మిషన్‌కు పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసిన టెక్నాలజీనే ఉపయోగించనున్నారు. చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడంతో చంద్రయాన్-4ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. అంతరిక్షంలో సొంతంగా 'భారతీయ అంతరిక్ష కేంద్రం' నిర్మించుకోవడంతోపాటు 2040 నాటికి వ్యోమగాములను చంద్రుడిపైకి పంపించాలని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందులో భాగంగానే చంద్రయాన్-4కు శ్రీకారం చుడుతోంది. ఈ మిషన్‌లో భారతీయ పరిశ్రమలను, విద్యా సంస్థలను భాగస్వాములను చేస్తారు.

### ఎన్‌జీఎల్‌వీ సూర్య

పాక్షిక పునర్వినియోగ తదుపరి తరం లాంచ్ వెహికల్(ఎన్‌జీఎల్‌వీ) 'సూర్య' అభివృద్ధికి సైతం కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇస్రో లాంచ్ వెహికల్ మార్క్-3 కంటే మూడు రెట్లు అధికంగా పేలోడ్‌ను ఇది మోసుకెళ్లగలదు. మార్క్-3తో పోలిస్తే ఖర్చు మాత్రం కేవలం 50 శాతమే పెరుగుతుంది. ఎన్‌జీఎల్‌వీ 'సూర్య' అభివృద్ధికి ప్రభుత్వం రూ.8,240 కోట్లు కేటాయించింది. గగన్‌యాన్ కార్యక్రమాన్ని మరింత విస్తరింపజేస్తూ భారతీయ అంతరిక్ష స్టేషన్‌లో మొదటి మాడ్యూల్(బీఏఎస్-1) అభివృద్ధికి కేబినెట్ పచ్చజెండా ఊపింది. గగన్‌యాన్‌లో భాగంగా 2028 డిసెంబర్ నాటికి ఎనిమిది మిషన్లు పూర్తిజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గగన్‌యాన్‌కు రూ.20,193 కోట్లు కేటాయించింది. కార్యక్రమ విస్తరణ కోసం అదనంగా రూ.11,170 కోట్లు కేటాయించింది.

బయోటెక్నాలజీ రీసెర్చ్ ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్(బయో-రైడ్) పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలియజేసింది. బయో టెక్నాలజీ రంగంలో పరిశోధనలు, అభివృద్ధికి ఈ పథకం తోడ్పాటు అందించనుంది. ఈ పథకం అమలుకు రూ.9,197 కోట్లు కేటాయించారు. యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ రంగాల్లో నేషనల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్(ఎన్‌సీఓఈ) ఏర్పాటు ప్రతిపాదనకు కేబినెట్ అంగీకారం తెలిపింది. ఈ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ద్వారా ఇండియాను కంటెంట్ హబ్‌గా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. 2024-25 రబీ సీజన్‌లో ఫాస్ఫేట్, పొటాష్ ఎరువులపై రూ.24,474.53 కోట్ల రాయితీ ఇచ్చేందుకు కేబినెట్ సుముఖత వ్యక్తంచేసింది. ఈ రాయితీ వల్ల సాగు వ్యయం తగ్గుతుందని, రైతులకు భరోసా లభిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైతన్నలకు కొరత లేకుండా నిరంతరాయంగా ఎరువులను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్(పీఎం-ఆశా)కు కేబినెట్ నుంచి ఆమోదం లభించింది. రైతులకు తగిన మద్దతు ధర అందించడంతోపాటు మార్కెట్‌లో నిత్యావసరాల ధరలను నియంత్రించడానికి 2025-26లో రూ.35,000 కోట్లతో ఈ పథకం అమలు చేస్తారు. పీఎం-ఆశాతో రైతులతోపాటు వినియోగదారులకు సైతం లబ్ధి చేకూరుతుందని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. దేశవ్యాప్తంగా గిరిజన వర్గాల సామాజిక-ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడమే లక్ష్యంగా 'ప్రధానమంత్రి జనజాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్'కు మంత్రివర్గం ఆమోదం తెలియజేసింది. ఈ పథకానికి రూ.79,156 కోట్లు కేటాయించారు.

### 'వీనస్ ఆర్బిటార్ మిషన్'

శుక్ర గ్రహంపై మరిన్ని పరిశోధనలకు గాను 'వీనస్ ఆర్బిటార్ మిషన్' అభివృద్ధికి కేంద్ర కేబినెట్ అంగీకారం తెలిపింది. డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అమలు చేస్తారు. శుక్ర గ్రహం కక్ష్యలోకి సైంటిఫిక్ స్పేస్‌క్రాఫ్ట్ పంపించాలని నిర్ణయించారు. 'వీనస్ ఆర్బిటార్ మిషన్'కు కేంద్ర కేబినెట్ రూ.1,236 కోట్లు కేటాయించింది. ఇందులో రూ.824 కోట్లతో స్పేస్‌క్రాఫ్ట్‌ను అభివృద్ధి చేస్తారు.

# ఎడ్‌టెక్‌కు తగ్గిన ఫండింగ్




హైదరాబాద్, : దశాబ్ద కాలంలో భారతీయ ఎడ్‌టెక్ రంగం నూతన గరిష్టాలను నమోదు చేసింది. ప్రస్తుతం ఈ రంగం నిధుల కొరతను ఎదుర్కొంటోంది. 2021లో దాని గరిష్ట స్థాయితో పోలిస్తే ఈ ఏడాది 47% తగ్గుదల ఉంది. అయితే అభివృద్ధి చెందుతున్న పోకడలు, మార్కెట్ స్థితిస్థాపకత ద్వారా ఈ రంగంలో దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఇటీవల విడుదలైన ట్రాక్‌ఎక్స్‌ఎన్ ఫీడ్ జియో రిపోర్ట్: ఎడ్‌టెక్ ఇండియా 2024 ప్రకారం భారతీయ ఎడ్‌టెక్ పర్యావరణ వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా మూడవ అత్యధిక నిధులతో కొనసాగుతోంది. ప్రస్తుతం నిధుల సవాళ్లు ఉన్నప్పటికీ దాని సామర్థ్యాన్ని గణాంకాలు నొక్కి చెబుతున్నాయి.

గరిష్టం నుంచి క్షీణత..

భారతీయ ఎడ్‌టెక్ రంగం 2024 సంవత్సరంలో ఇప్పటి వరకు 215 మిలియన్ డాలర్ల నిధులను సేకరించింది. 2023లో పరిశ్రమ 321 మిలియన్ డాలర్లను అందుకుంది. అయితే ఈ మొత్తాలు 2021లో సేకరించిన 4.1 బిలియన్ డాలర్ల అత్యున్నత స్థాయితో పోల్చితే చాలా తక్కువగా ఉంది. 2022లో మొదలైన క్షీణత 2023 వరకు కొనసాగింది. 2022లో ఈ రంగం 87 శాతం క్షీణించింది. ఇది స్థూల ఆర్థికపర ఎదురుగాలులు, పెట్టుబడిదారుల హెచ్చరిక, సంప్రదాయ అభ్యాస నమూనాలకు తిరిగి మారడం వంటి కారణాలతో కూడిన సవాళ్ల వాతావరణాన్ని ప్రతిబింబిస్తుంది.

పుంజుకునే సంకేతాలు..

ఇన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ ఈ రంగం పుంజుకునే సంకేతాలను చూపుతోంది. 2024 మొదటి అర్థ భాగంలో ఎడ్‌టెక్ రంగంలోకి వచ్చిన నిధులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 96 శాతం దూసుకెళ్లి 164 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2023 జనవరి-జూన్‌లో ఇది 81.9 మిలియన్ డాలర్లుగా ఉంది. ఈ వృద్ధి స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ 2021 క్యూ3లో ఎడ్‌టెక్ పరిశ్రమ అందుకున్న 2.48 బిలియన్ డాలర్ల త్రైమాసిక గరిష్టంతో పోలిస్తే చాలా తక్కువ.

మార్కెట్ సవాళ్లు ఉన్నప్పటికీ..

నిధుల హెచ్చుతగ్గుల మధ్య కీలక కంపెనీలు వ్యూహాత్మక ఎత్తుగడలను కొనసాగించాయి. ఆన్‌లైన్ లెండింగ్ ప్లాట్‌ఫామ్ అవాన్స్ 120 మిలియన్ డాలర్ల నిధులను పొందింది. న్యాయ విద్య స్టార్టప్ అయిన లాసీకో 2024లో పబ్లిక్ ఇష్యూకు వెళ్లింది. దీంతో ఈ ఏడాది ఎడ్‌టెక్ రంగంలో ముఖ్యమైన మైలురాళ్లు నమోదయ్యాయి. ఈ పరిణామాలు విస్తృత మార్కెట్ సవాళ్లు ఉన్నప్పటికీ పెట్టుబడిని ఆకర్షించడానికి, వృద్ధిని పెంచడానికి రుణాలు, ప్రత్యేక శిక్షణా ప్లాట్‌ఫామ్‌ల వంటి ఎడ్‌టెక్‌లోని సముచిత విభాగాల సామర్థ్యాన్ని నొక్కిచెప్పాయి.

2024లో ఒకటి మాత్రమే..

అన్‌అకాడమీ, ఎరుడిటస్, అప్‌గ్రాడ్ వంటి ప్రముఖ ఎడ్‌టెక్ కంపెనీలు భారత మార్కెట్‌లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. అన్‌అకాడమీ ఏకంగా 3.44 బిలియన్ డాలర్ల విలువతో అగ్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ఈ రంగంలో 2023 నుండి కొత్త యునికార్న్ ఉద్భవించలేదు. పెట్టుబడిదారుల విశ్వాసం ఇంకా పూర్తిగా కోలుకోలేదని ఇది సూచిస్తోంది. ఈ రంగంలో కొనుగోళ్లు 2021లో ఏకంగా 31 నమోదయ్యాయి. 2023లో ఈ సంఖ్య 13కు పరిమితమైంది. 2024లో ఒకటి మాత్రమే నమోదు కావడం నిరాశ కలిగిస్తోంది.

మారుతున్న పెట్టుబడుల తీరు..

భారతీయ ఎడ్‌టెక్ రంగంలో నిధుల ల్యాండ్‌స్కేప్ నాటకీయంగా మారిపోయింది. లేట్ స్టేజ్ నిధులు 2021లో గరిష్ట స్థాయికి చేరుకుని 3.9 బిలియన్ డాలర్లు నమోదయ్యాయి. 2023లో 187 మి.డాలర్లు, 2024లో ఇప్పటి వరకు 166 మిలియన్ డాలర్లకు పడిపోయింది. ప్రారంభ దశ పెట్టుబడులు 2022లో 654 మి.డాలర్ల నుండి 85 శాతం తగ్గి ఆ తర్వాతి సంవత్సరంలో 96.4 మి.డాలర్లకు వచ్చి చేరాయి. 2021లో 175 మి.డాలర్లకు చేరుకున్న సీడ్ స్టేజ్ ఫండింగ్ 2024లో కేవలం 8.5 మి.డాలర్లకు పడిపోయింది. అన్ని దశలలో తగ్గుతున్న పెట్టుబడులనుబట్టి ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నట్టు అవగతమవుతోంది. స్థూల ఆర్థిక అనిశ్చితులు, మహమ్మారి అనంతర విద్యా విధానంలో మార్పులు ఇందుకు కారణం.


యూఎస్ తర్వాత మనమే..

ప్రస్తుత నిధుల సవాళ్లు ఉన్నప్పటికీ భారతీయ ఎడ్‌టెక్ రంగం గ్లోబల్ లీడర్‌గా ఉంది. ఆరు యునికార్న్‌లతో విజయవంతంగా కొనసాగుతోంది. యూనికార్న్‌ల సంఖ్య పరంగా యూఎస్ తర్వాత రెండవ స్థానంలో భారత్ నిలిచింది. మారుతున్న వినియోగదారుల అవసరాలు, అంచనాలకు అనుగుణంగా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విద్యా నమూనాల ఏకీకరణ ద్వారా ఈ రంగం భవిష్యత్తు వృద్ధి ఆధారపడి ఉంది. ఆర్టిఫీయల్ ఇంటెలిజెన్స్, తరగతి గదులలో వాయిస్ టెక్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను స్వీకరించడం ఆవిష్కరణను ప్రోత్సహిస్తుంది. అలాగే వృద్ధికి కొత్త మార్గాలను సృష్టిస్తోంది. ఉదాహరణకు వ్యక్తిగతీకరించిన అభ్యాసం, స్మార్ట్ అసెస్‌మెంట్‌లు, ఏఐ ఆధారిత అడాప్టివ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లు ఈ రంగంలో ప్రముఖంగా మారుతున్నాయి.

విస్తరణకు అనుకూలమైన విధానం

డిజిటల్ విద్య, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలను నొక్కిచెప్పే జాతీయ విద్యా విధానం-2020 వంటి విధాన మద్దతు భవిష్యత్ విస్తరణకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తోంది. సంప్రదాయ, డిజిటల్ వేదికలలో ఉత్తమమైన వాటిని మిళితం చేసే హైబ్రిడ్ లెర్నింగ్ మోడల్స్ ప్రమాణికంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో ఈ విధానం విద్య సౌలభ్యాన్ని, నాణ్యతను పెంపొందిస్తుంది. దీర్ఘకా లిక దృక్పథం సానుకూలంగానే ఉన్నప్పటికీ భారతీయ ఎడ్‌టెక్‌కు ముందున్న మార్గం సవాళ్లతో నిండి ఉంది అని ట్రాక్‌ఎక్స్‌ఎన్ నివేదిక చెబుతోంది.

## టార్గెట్ మార్చిన హైడ్రా.. కూల్చివేతలు ఎక్కడంటే..!




**హైదరాబాద్, :** హైదరాబాద్ లోని చెరువులు, ప్రభుత్వ భూములు పరిరక్షణగా ఏర్పాటైన హైడ్రా.. దూసుకెళ్తోంది. ఇప్పటికే చెరువుల్లోని బఫర్, ఎఫ్టీఎల్ లో ఉన్న నిర్మాణాలను కూల్చివేసిన సంగతి తెలిసిందే. కొద్ది రోజులుగా హైడ్రా స్పీడ్ తగ్గించింది. తాజాగా లేక్ వ్యూ పేరుతో ప్రజలను ఆకర్షితులను చేస్తున్నారు. చాలా మంది బిల్డర్లు, చెరువులను అక్రమించి లేదా చెరువుల బఫర్ జోన్, ఎఫ్టీల్ లో అపార్ట్ మెంట్లు నిర్మించి లేక్ వ్యూ అని ప్రచారం చేసుకుంటున్నాయి. ఇప్పుడు హైడ్రా ఇలాంటి ప్రాజెక్టులపై విచారణ చేయనుంది. ఈ ప్రాజెక్టులు బఫర్ లోజన్, ఎఫ్టీఎల్ లో ఉన్నాయా లేదా చెక్ చేయనుంది. హైడ్రా విచారణ చేసే జాబితాలో సాధారణ ప్రాజెక్టులతో పాటు బడా నిర్మాణ సంస్థలకు చెందిన 'లేక్ వ్యూ' ప్రాజెక్టులు ఉన్నట్లు తెలుస్తోంది. హైడ్రా చర్యలతో చెరువులకు దగ్గర ఉన్న నిర్మాణాల్లో కొనుగోలు చేసేందుకు కస్టమర్లు భయపడుతున్నారు. హైడ్రా త్వరగా విచారణ పూర్తి చేస్తే ఏ ప్రాజెక్టు బఫర్ జోన్, ఎఫ్టీఎల్ లో ఉందో తెలుసుకోవచ్చు. దీంతో పాటు హైడ్రా హుస్సేన్ సాగర్ పై ఫోకస్ పెట్టనట్లు తెలుస్తోంది. థ్రిల్ సిటీ, జలవహార్ హుస్సేన్ సాగర్ ఎఫ్టీఎల్ లో నిర్మించారని హైడ్రాకు భారీగా ఫిర్యాదులు వెళ్లాయి. హుస్సేన్ సాగర్ పక్కకు నిర్మించిన జలవిహార్ పై చర్యలు తీసుకోవాలని తాజాగా సీపీఐ నేతలు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. సీపీఐ జాతీయ నేత, మాజీ ఎంపీ అజీజ్ పాషా ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు. స్సేన్ సాగర్ బఫర్ జోన్, ఎఫ్టీఎల్ 12.5 ఎకరాల్లో జలవిహార్ ఉందని వారు పేర్కొన్నారు. హుస్సేన్ సాగర్ ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధి జలవిహార్ నిర్మాణాన్ని వ్యతిరికిస్తూ ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ కోర్టును ఆశ్రయించినట్లు గుర్తు చేశారు. అలాగే థ్రిల్ సిటీ పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వస్తున్నాయి. దీంతో హైడ్రా హుస్సేన్ సాగర్ పై దృష్టి పెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. 2007లో అప్పటి ప్రభుత్వం జలవిహార్ ఏర్పాటు చేసుకునేందుకు 30 ఏళ్ల పాటు భూమిని లీజ్ కు ఇచ్చింది.

## నవంబర్10లోగా బీసీ గణన పూర్తి చేయాలి : కేటీఆర్



**హైదరాబాద్, :** వచ్చే నవంబర్ 10వ తేదీలోగా బీసీ గణన పూర్తి చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాల్సిందేనన్నారు. అమలు జరిగే వరకు కాంగ్రెస్ సర్కారును నిలదీస్తామని.. 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ బీసీ నేతలతో కేటీఆర్ సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ పేరుతో చేసిన మోసంపై పార్టీకి సంబంధించిన బీసీ నేతలతో చర్చించినట్లు తెలిపారు. వెంటనే సమగ్ర కులగణన ప్రారంభించి.. నవంబర్ 10వ తేదీలోగా పూర్తి చేయకుంటే బీసీల తరపున ఎలా ముందుకువెళ్తామన్న దానిపై కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అవసరమైతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని కేటీఆర్ హెచ్చరించారు. బీసీలకు రూ.లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి రూ.8వేలకోట్లు మాత్రమే బడ్జెట్‌లో పెట్టారని విమర్శించారు. బీసీ సబ్‌ప్లాన్ తీసుకురావాలన్నారు. రూ.25వేల నుంచి రూ.35వేలకోట్లు పెట్టాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీల వాటా పెంచాలన్నారు. ఎంబీసీలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామన్నారని.. హామీ ఇచ్చిన మేరకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేబినెట్‌లో ఇద్దరు మాత్రమే బీసీ మంత్రులు ఉన్నారన్నారు. నేతన్నలు సంక్షోభంలో ఉన్నారని.. చేపపిల్లల పంపిణీ ఆపేసి గంగపుత్రుల పొట్టగొడుతున్నదని ధ్వజమెత్తారు. బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. బీసీ డిక్లరేషన్‌లోనే దాదాపు దాదాపు 70 హామీలు ఉన్నాయని, బీసీల కోసం బీఆర్ఎస్ కదిలిందన్నారు. రాష్ట్రంలోని బలహీన వర్గాలకు పెద్దదిక్కుగా బీఆర్ఎస్ ఉంటుందన్నారు. రిటీ ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల కోసం దేశంలోని అన్ని ప్రభుత్వాల జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం క్లాను రద్దు చేస్తారా? బీఆర్ఎస్ నేత ప్రశ్నించారు. ఈ జమిలీ ఎన్నికలపై పార్టీ నేతలమంతా కూర్చొని చర్చించి నిర్ణయిస్తామన్నారు.

## వైరల్ అవుతోన్న నాగబాబు ట్వీట్స్.. ఎవరికోసం ఆ కొటేషన్‌లు?



**హైదరాబాద్, :** గత కొద్దిరోజులుగా ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ బాషా పేరు టాలీవుడ్‌లో మార్మోగిపోతోన్న విషయం తెలిసిందే. తనపై పలుమార్లు అత్యాచారం చేశాడంటూ ఓ మహిళా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జానీ మాస్టర్‌పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నేడు ఉదయం బెంగళూరులో అతడిని అదుపులోకి తీసుకున్నారు. సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసు బృందం అతడిని బెంగళూరు నుంచి హైదరాబాద్ తీసుకొస్తున్నారు. జానీ మాస్టర్ అరెస్టైన వేళ సినీ నటుడు నాగబాబు చేసిన ట్వీట్స్ సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. 'న్యాయస్థానంలో నేరం రుజువయ్యే వరకు ఏ వ్యక్తిని నేరానికి పాల్పడినట్లుగా పరిగణించలేరు' అని బ్రిటిష్ లాయర్ సర్ విలియం గారో కొటేషన్‌ను నాగబాబు రాసుకొచ్చారు. 'మీరు విన్న ప్రతిదాన్ని నమ్మవద్దు. ప్రతి కథకు మూడు పార్శ్వాలు ఉంటాయి. మీ వైపు, నా వైపు మరియు నిజం' అని అమెరికా జర్నలిస్ట్ రాబర్ట్ ఎవాన్స్ రాసిన కొటేషన్‌ను మరో ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ రెండు ట్వీట్‌లలో జానీ మాస్టర్ గురించి నాగబాబు ఏమీ మాట్లాడకపోయినా.. వాటి అర్థాలను చూస్తే జానీ కోసమే వేసినట్టు ఉంది. సర్ విలియం గారో, రాబర్ట్ ఎవాన్స్ కొటేషన్‌లను నాగబాబు ట్వీట్ చేయడంతో నెట్టింట పెద్ద చర్చ మొదలైంది. ఇందుకు కారణం లేకపోలేదు. జానీ మాస్టర్ జనసేన పార్టీలో కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. అంతేకాదు మెగా ఫ్యామిలీతో కూడా ఆయనకి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. జానీ మాస్టర్‌కు నాగబాబు మద్దతు ఇచ్చారని నెటిజెన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ం

## చౌకగా లభిస్తోన్న ముడి చమురు



**న్యూఢిల్లీ,:** రష్యా ముడిచమురు ఇప్పటికీ తక్కువ ధరకే లభిస్తుందని కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. దాంతో రష్యన్ కంపెనీల నుంచి క్రూడాయిల్ కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా రష్యా ముడిచమురు దిగుమతులపై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. దాంతో రష్యా తక్కువ ధరకు క్రూడాయిల్ విక్రయిస్తోంది. భారత్ తన చమురు అవసరాల్లో 88 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. ప్రపంచంలోని అతిపెద్ద ఇంధన వినియోగదారుల్లో భారత్ ఒకటిగా ఉంది. దేశీయంగా వార్షిక ముడిచమురు శుద్ధి సామర్థ్యం సుమారు 252 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది. అంటే రోజుకు 50.04 లక్షల బ్యారెల్స్ శుద్ధి చేసే కెపాసిటీ కలిగి ఉంది. భవిష్యత్తులో ఇంధన వినియోగం పెరగనుందని మంత్రి అన్నారు. అందుకు అనుగుణంగా సంవత్సరానికి 300 మిలియన్ మెట్రిక్ టన్నుల (రోజూ 60 లక్షల బ్యారెల్స్) వరకు చమురు శుద్ధి చేసేలా కర్మాగారాల సామర్థ్యాన్ని పెంచే ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని తెలిపారు. ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్-రష్యాల మధ్య నెలకొన్న భౌగోళిక అనిశ్చితుల వల్ల యూరప్ దేశాలు రష్యా క్రూడ్ దిగుమతిపై ఆంక్షలు విధించాయి. దాంతో రష్యా చమురు ధరను తగ్గించడంతోపాటు రూపాయిల్లో ట్రేడ్ చేసుకునేందుకు వీలు కల్పించింది. ఇతర దేశాల నుంచి పోలిస్తే రష్యా చమురు దిగుమతి భారత్‌కు కలిసివచ్చింది. చైనా కూడా రష్యా చమురు వాడకాన్ని పెంచింది. ఈ పరిణామాల వల్ల ప్రస్తుతం భారత్‌కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా రష్యా ఉద్భవించింది. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముందు భారత్‌కు చమురు దిగుమతిలో రష్యా వాటా 1 శాతం కంటే తక్కువే ఉండేది. క్రమంగా అది పెరుగుతూ దాదాపు 40 శాతం వాటాకు చేరింది.

# సరైన దిశలో తొలి అడుగు



కోర్టు నోరు విప్పిందంటే న్యాయం నిలబడుతుందని సామాన్యులకు ఆశ. దేశంలో చట్టాలను తుంగలో తొక్కుతున్న బుల్‌డోజర్ సంస్కృతిపై మంగళవారం దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు కాసింతైనా సంతోషం కలిగిస్తున్నది అందుకే. అనేక రాష్ట్రాలలో క్రిమినల్ కేసుల్లో దర్యాప్తును ఎదుర్కొంటున్న నిందితులు, వారి కుటుంబ సభ్యుల ప్రైవేట్ గృహాలు, ఆస్తు లపై బుల్‌డోజర్లను నడిపిస్తూ... 'దాన్ని ఘనకార్యంగా పేర్కొంటూ, సమర్థించుకుంటున్న' వైఖరి పాలకుల సాక్షిగా పెచ్చుమీరుతోంది. ఈ పరిస్థితుల్లో తదుపరి విచారణ జరిగే అక్టోబర్ 1 దాకా దేశవ్యాప్తంగా ఈ అడ్డగోలు కూల్చివేతలన్నిటికీ సుప్రీమ్ కోర్ట్ అడ్డుకట్ట వేయడం విశేషం. అదే సమ యంలో నీటి వసతులు, రైల్వే లైన్లకు అడ్డుగానూ, ఫుట్‌పాత్‌లు, ప్రభుత్వ స్థలాల్లోనూ సాగిన దురా క్రమణలనూ, అనధికారిక నిర్మాణాలనూ కూల్చేందుకు అభ్యంతరం లేదని సుప్రీమ్ పేర్కొంది. అలాగే, కూల్చివేతలపై దేశవ్యాప్తంగా అమలయ్యేలా నిర్ణీత మార్గదర్శకాల్ని రూపొందించాలన్న కోర్ట్ ప్రతిపాదన హర్షణీయం. ఇన్నాళ్ళ తరువాత ఇప్పటికైనా ఇది సరైన దిశలో సరైన అడుగు. యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలోని ఉత్తరప్రదేశ్‌లో 2017లో ఈ బుల్‌డోజర్ న్యాయానికి బీజం పడింది. ఆ తరువాత ఇది అనేక బీజేపీ పాలిత రాష్ట్రాలకు పాకింది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే ఇప్పటికి 4.5 లక్షల దాకా గృహాలు ఇలా నేలమట్టమయ్యాయని అంచనా. ఇకపై చట్టవిరుద్ధంగా ఒక్క కూల్చివేత జరిగినా అది పూర్తిగా రాజ్యాంగ విధానానికే విరుద్ధమని కోర్ట్ పేర్కొనడం గమనార్హం. నిజానికి, గతంలోనూ కోర్టులు ఇలాంటి వ్యాఖ్యలు చేసినా, వాటి ఆదేశాలను ధిక్కరిస్తూ అనేకచోట్ల కూల్చివేతలు యథేచ్ఛగా సాగాయి. అసలు అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని నిందితుల మీదకు బుల్‌డోజర్‌ను నడిపిస్తున్న తీరుపై చాలా కాలంగా చర్చ జరుగుతోంది. తప్పు చేసినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సింది పోయి, నోటీసులైనా ఇవ్వకుండా, నిర్ణీత ప్రక్రియ ఏదీ పాటించకుండా వారికి శిక్షగా బుల్‌డోజర్‌ను ఉపయోగించడమేమిటనే ధర్మబద్ధమైన ప్రశ్నలు వినిపిస్తూ వచ్చాయి. పైపెచ్చు, ముస్లిమ్‌ల ఇళ్ళను లక్ష్యంగా చేసుకొని కూల్చివేతలు సాగించడమనేది బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పాలనా విధానంగా తయారవడం ఆందోళన రేపింది. ఈ పరిస్థితుల్లో జస్టిస్ బి.ఆర్. గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీమ్ కోర్ట్ డివిజన్ బెంచ్ ఈ పద్ధతిని తప్పుబట్టింది. ఒక కేసులో నిందితులైనంత మాత్రానో, లేదంటే దోషి అయినంత మాత్రానో వారి ఇంటిని కూల్చేయవచ్చా? అందుకు చట్టం అనుమతిస్తుందా? లేదు కదా! ఆ మాటే సుప్రీమ్ అంటోంది. పైగా ఇంట్లో ఎవరో ఒకరు నేరం చేస్తే, కూల్చివేతలతో ఆ కుటుంబం మొత్తానికీ శిక్ష విధించడం ఏ రకంగా సబబు? ప్రభుత్వ పాలన నిర్వహించే కార్యనిర్వాహక వ్యవస్థ జడ్జిగా మారి, శిక్షించవచ్చా? ఆక్రమణలనూ, అనధికారిక నిర్మాణాలనూ తొలగించేందుకు వివిధ రాష్ట్రాల్లోని స్థానిక చట్టాలు అనుమతిస్తున్నాయి. కానీ, వాటిని ప్రతిపక్షాల పీక నొక్కేందుకూ, నిర్ణీత వర్గాలపై ప్రతీకారేచ్ఛకూ సాధనంగా మార్చుకోవడంతోనే అసలు సమస్య. గొంతు విప్పిన భార తీయ ముస్లిమ్‌లపై ఉద్దేశపూర్వకంగా సాగుతున్న దాడిలో భాగమే ఈ కూల్చివేతలని చివరకు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సైతం పేర్కొనే పరిస్థితి వచ్చిందంటే తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఈ బుల్‌డోజర్ న్యాయం దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ పద్ధతుల్లో సాగుతున్నా, అన్ని చోట్లా ఒక అంశం మాత్రం సర్వసాధారణం. అది ఏమిటంటే – గతంలో కోర్టులిచ్చిన ఆదేశాలను పట్టించుకోకుండా, నిర్ణీత ప్రక్రియ అంటూ లేకుండానే ఈ కూల్చివేతలు కొనసాగడం! దురాక్రమణ లకు వ్యతిరేకంగా ఉద్యమం అంటూ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ లాంటి చోట్ల ఇటీవలి కూల్చివేతల్లోనూ చట్ట ఉల్లంఘన నిర్భీతిగా సాగింది. గుజరాత్, అస్సామ్, త్రిపురల్లో సైతం కూల్చివేతల పర్వానికి కట్టడి లేకుండా పోయింది. అసాంఘిక శక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమిస్తోందనే భావన కల్పిస్తూ, రాజకీయ లబ్ధి పొందడం అధికార పార్టీల వ్యూహం. దానిలోని మతపరమైన కోణాన్ని కప్పిపుచ్చడం వాటికి వెన్నతో పెట్టిన విద్య. ఈ బుల్‌డోజర్‌సంస్కృతిపై భారత అత్యున్నత న్యాయస్థానం జోక్యానికి ఇంతకాలం పట్టడం విచారకరమే. అయితే, ఇప్పుడిక పనిప్రదేశాల్లో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా 'విశాఖ' మార్గదర్శకాలు చేసినట్టుగానే దీనిపైనా అఖిల భారత స్థాయిలో కోర్టు మార్గదర్శకాలు ఇవ్వనుండడం ఒకింత ఊరట. అనధికారిక నిర్మాణాల గుర్తింపు, నోటీసులివ్వడం, వాదనలు వినడం, అనంతరం చట్టబద్ధంగా కూల్చివేతలు జరపడం... ఈ ప్రక్రియ అంతటికీ దేశవ్యాప్తంగా ఒకే విధమైన నియమావళి ఉండడం కచ్చితంగా మంచిదే. ఇటీవలి కూల్చివేతల డేటాను నిశితంగా సమీక్షిస్తే అనేక లోపాలు కనిపిస్తాయి. అందుకే, ఈ అంశంపై సంబంధిత వర్గాల నుంచి సూచనలు కోరుతున్న కోర్ట్ రేపు మార్గదర్శకాల రూపకల్పనలోనూ జాగ్రత్తగా వ్యవహరించడం కీలకం. మత ఘర్షణలు, ఆ వెంటనే సాగే కూల్చి వేతల మధ్య సంబంధాన్ని కప్పిపుచ్చేందుకు పాలకులు ఎత్తులు వేయడం తరచూ చూస్తున్నాం. ఆ పన్నాగాలు పారనివ్వకుండా మార్గదర్శకాల తయారీ అవసరం. అలాగే, ఎప్పుడో నోటీసులు ఇచ్చా మని మభ్యపెట్టేందుకు వెనకటి తేదీలతో కాగితాలు చూపించి, పాలనా యంత్రాంగం ఇష్టారీతిన సాగించే కూల్చివేతలకు చెక్ పెట్టాలి. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా జరిగే ఏ చర్యలనూ అనుమతించని రీతిలో నియమావళిని కట్టుదిట్టంగా రూపొందించాలి. ఆదేశాల ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించి, కోర్టు ధిక్కారం కింద కఠిన చర్యలు చేపట్టాలి. ప్రజలెనుకున్న పాలకులు తామే జడ్జీలుగా, తామే శిక్షలు అమలు చేసేవారిగా ప్రవర్తిస్తే అది పౌరుల ప్రాథమికహక్కులకే భంగకరం.

## లెబనాన్‌లో మళ్లీ అనూహ్య పేలుళ్లు
## 14 మంది దుర్మరణం 450 మందికి గాయాలు
## ఇజ్రాయెల్ కొత్త యుద్ధ తంత్రం

బీరుట్: వాకీటాకీలు, సౌర విద్యుత్ వ్యవస్థల పేలుళ్లతో లెబనాన్ దద్దరిల్లింది. గాజా స్ట్రిప్‌పై భీకర భూతల, గగనతల దాడులతో తెగబడిన ఇజ్రాయెల్ తాజా తన లక్ష్యాన్ని లెబనాన్ వైపు తిప్పిందని బుధవారం నాటి అనూహ్య పేలుళ్ల స్పష్టమైంది. హెజ్‌బొల్లా సాయుధులు విరివిగా వాడే పేజర్‌లు పేలి 24 గంటలు గడవకముందే లెబనాన్‌లో బుధవారం వాకీటాకీలు, సౌరవిద్యుత్ వ్యవస్థలు పేలిపోయాయి. ఈ అనూహ్య పేలుళ్ల ఘటనల్లో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. 450 మంది గాయాలపాలయ్యారు. మృతులు, క్షతగాత్రుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. పేజర్‌ల పేలుళ్లతో 13 మంది చనిపోయి 2,800 మంది రక్తమోడిన తరుణంలో మరో 'సాంకేతిక' పేలుళ్ల పర్వానికి దిగి ఇజ్రాయెల్ కొత్త యుద్ధతంత్రానికి తెరలేపిందని అంతర్జాతీయంగా విశ్లేషణలు వెల్లువెత్తాయి. గాజా స్ట్రిప్‌లో దాదాపు మొత్తం భూభాగాన్ని జల్లెడపట్టిన ఇజ్రాయెల్ ఇప్పుడు తన లక్ష్యాన్ని లెబనాన్‌కు మార్చుకుందని తాజా ఉదంతం చాటుతోంది.

### అంతిమయాత్ర వేళ పేలుళ్లు

పేజర్‌ల పేలుళ్లలో మరణించిన ముగ్గురు హెజ్‌బొల్లా సభ్యులు, ఒక చిన్నారి అంతిమయాత్రలు బీరుట్ శివారులోని దహియేలో కొనసాగుతున్నపుడే వాకీటాకీలు పేలడం గమనార్హం. "బీరుట్‌లో చాలా చోట్ల వాకీటాకీలు పేలాయి. ఎలక్ట్రానిక్ పరికరాలు పేలిన ఘటనల్లో 9 మంది చనిపోయారు" అని లెబనాన్ ఆరోగ్య శాఖ బుధవారం ప్రకటించింది. బీరుట్ నగరంతోపాటు లెబనాన్‌లో చాలా చోట్ల పేలుళ్లు జరిగాయని హెజ్‌'ల్లా ప్రతినిధులు చెప్పారు. వాయవ్య తీర పట్టణమైన సిడాన్‌లో ఒక కారు, ఒక మొబైల్ ఫోన్ దుకాణం వాకీటాకీల పేలుడుకు ధ్వంసమైన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. రక్తమోడుతూ వందలాది మంది ఆస్పత్రులకు పోటెత్తుతున్న దృశ్యాలు స్థానిక మీడియాలో కనిపించాయి. "ఇలాంటిది నేనెప్పుడూ చూడలేదు. గాయపడిన వారిలో చాలా మందికి చేతివేళ్లు తెగిపోయాయి. కళ్లు దెబ్బతిన్నాయి" అని బీరుట్‌లోని దీయూ ఆస్పత్రిలో వైద్యురాలు నౌర్ ఎల్ ఓస్తా చెప్పారు. " వరుస అనూహ్య పేలుళ్లతో ఇజ్రాయెల్, హెజ్‌బొల్లాలు పూర్తిస్థాయి యుద్ధానికి ఆజ్యంపోస్తున్నాయి' అని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ బుధవారం ఆందోళన వ్యక్తంచేశారు.

# నిన్న పేజర్లు నేడు వాకీ టాకీలు





### దాడికి ఇదే సరైన సమయమా?

వేలాది మంది హెజ్‌బొల్లా సైనికులు గాయాలపాలై ఆస్పత్రులకు పరిమితమయ్యారు. పేజర్‌ల పేలుడుతో హెజ్‌బొల్లాలో కమ్యూనికేషన్ నెట్‌వర్క్ కోలుకోనంతగా దెబ్బతింది. వాకీటాకీలు, సోలార్ వ్యవస్థల పేలుళ్లతో పౌరుల్లో ఆందోళనల నడుమ దేశంలో శాంతిభద్రతలపై లెబనాన్ దృష్టిపెట్టాల్సిఉంది. ఈ తరుణంలో దాడి చేస్తే శత్రువును భారీగా దెబ్బ కొట్టవచ్చని ఇజ్రాయెల్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. తమ గడ్డపై వరుస పేలుళ్లతో ఆగ్రహించిన లెబనాన్, హెజ్‌బొల్లా సాయుధాలు దాడులకు తెగబడొచ్చన్న ఇజ్రాయెల్ భావించింది. దీంతో ముందస్తు జాగ్రత్తగా లెబనాన్ సరిహద్దు ప్రాంతాలకు ఇజ్రాయెల్ అదనపు బలగాలను తరలించింది. అక్టోబర్ 8న గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ దమనకాండ మొదలైననాటి నుంచి ఇజ్రాయెల్‌పైకి హెజ్‌బొల్లా రాకెట్, డ్రోన్ దాడులు చేస్తోంది.

### ఉద్రిక్తతలను ఆపండి: ఐరాస

లెబనాన్ వాకీటాకీల పేలుళ్ల ఘటనపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తచేసింది. " పరిస్థితి చేయిదాట కుండా ఇరు పక్షాలు సంయమనం పాటించాలి" అని ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఆంటోనియో గుటెరస్ అన్నారు. " బందీలను విడిచిపెట్టి శాంతి స్థాపనకు కట్టుబడాలి. ఎలక్ట్రానిక్ పరికరాల పేలుళ్లకు పాల్పడటం చూస్తుంటే ఇది భారీ సైనిక చర్యకు కసరత్తులా తోస్తోంది" అని గుటెరస్ వ్యాఖ్యానించినట్లు ఆయన అధికార ప్రతినిధి స్టీఫెన్ డ్యుజారిక్ చెప్పారు.

### యుద్ధంలో కొత్త దశ మొదలైంది: ఇజ్రాయెల్

వాకీటాకీల ఉదంతం తర్వాత రమాట్ డేవిడ్ వైమానిక స్థావరంలో ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యావ్ గాలంట్ మాట్లాడారు. " యుద్ధంలో కొత్త దశకు తెరలేపుతున్నాం. యుద్ధక్షేత్ర కేంద్ర స్థానం ఉత్తరం నుంచి దిశ మార్చుకుంటోంది. మాకు ఇప్పుడు స్థిరత్వం అవసరం. బలగాలు, వనరులను వేరే లక్ష్యం వైపు వినియోగించే అవకాశముంది. బుధవారం అద్భుత ఫలితాలు సాధించాం" అని సైనికులనుద్దేశించి ప్రసంగించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ అత్యున్నత స్థాయి భద్రతాధికారులతో అత్యవసరంగా సమావేశమయ్యారు. హెజ్‌బొల్లాపై అదనపు దాడులకు సిద్ధమవుతున్నామని చెప్పారు. దీంతో లెబనాన్‌తో పూర్తిస్థాయి యుద్ధానికి ఇజ్రాయెల్ సమాయత్తమవుతోందని అర్థమవుతోంది. కాగా, వరుస పేలుళ్లపై స్వతంత్ర్య దర్యాప్తు జరపాలని ఐరాస మానవహక్కుల సంస్థ చీఫ్ వోకర్ టర్క్ డిమాండ్‌చేశారు.

# కాకూడదు.సం'క్షామం'



'సంక్షేమం, అభివృద్ధి ఈ రెండూ మా ప్రభుత్వానికి రెండు కండ్లు. వాటిని జోడెద్దుల్లాగా పరుగులు పెట్టిస్తాం' సరిగ్గా 20 ఏండ్ల క్రితం కాంగ్రెస్ను అధికారంలోకి తెచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి అన్న మాటలివి. తెలంగాణ ఏర్పడ్డాక దశాబ్ద కాలంపాటు అధికార పీఠానికి దూరంగా ఉన్న ఆ పార్టీని గద్దెమీద కూర్చోబెట్టిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సైతం తొమ్మిది నెలల క్రితం అవే మాటలను వల్లెవేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సంక్షేమం, ప్రజా పాలనలో అందరి సమస్యలనూ పరిష్కరిస్తామంటూ ఆయన భరోసానిచ్చారు. ఆ మేరకు హైదరాబాద్లోని ప్రజాభవన్ (ప్రగతి భవన్)తో పాటు జిల్లాల్లోనూ 'ప్రజావాణి' కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంగతి విదితమే. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించటం, వాటిని కంప్యూటరీకరించటం, మెసేజ్ల రూపంలో రశీదు (ఎక్నాలెడ్జ్మెంట్) లనివ్వటం వరకూ ఓకే. కానీ ఆ తర్వాతే కథ ముందు కు సాగటం లేదని వినికిడి. రేషన్ కార్డులకు సంబంధించి తాజాగా ప్రభుత్వం ప్రకటించిన ఓ నిర్ణయమే అందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది. రేవంత్ సర్కారు కొలువుదీరిన కొత్తలోనే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకూ ఉచిత కరెంటు, రూ.500కే గ్యాస్ సిలిండర్ తదితరాంశాల కోసం నెల రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన విషయం మనకు ఎరుకే. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి ద్వారా మొత్తం 55 వారాల్లో 5.30 లక్షల దరఖాస్తులు అందినట్టు సర్కార్ వెల్లడించింది. హైదరాబాద్లోని ప్రజా భవన్లో ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్వహిస్తున్న ఆ కార్యక్రమానికి ఇప్పటి వరకూ 66 వేల అర్జీలు వచ్చాయన్నది అధికారిక వర్గాల లెక్క. వీటిలో అత్యధికం ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, ఉపాధి కల్పనకు సంబంధించినవే ఉండటం గమనార్హం. ఆయా దరఖాస్తుల్లో లక్షకు పైగా పెండింగ్లో ఉన్నాయనే విషయాన్ని అదే అధికారులు విడుదల చేసిన బులెటిన్ చెబుతోంది. పరిస్థితి ఈ విధంగా ఉన్నప్పుడు ఉన్న దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా మీనమేషాలు లెక్కిం చటం విడ్డూరం. అక్టోబరులో రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభిస్తామంటూ మంత్రివర్గ ఉపసంఘం చెప్పటం మరీ హాస్యాస్పదం. అంటే ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తులను ఇంతవరకూ చూడలేదా? చూసినా వాటిని ఏం చేయాలో తెలియలేదా? అనే సందేహాలు రాకమానవు. డిసెంబరు ఏడో తేదీ నాటికి కాంగ్రెస్ కొలువుదీరి ఏడాది పూర్తి కాబోతున్న స్థితిలో ఇంకా కమిటీలు, కాలయాపనలు అంటే జనంలో విశ్వసనీయతను తమంతట తాము తగ్గించుకున్నట్టే. గత పదేండ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన బీ(టీ)ఆర్ఎస్ ఆ కాలంలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా పేదల సహనానికి పరీక్ష పెట్టింది. దీంతో ఆ కార్డు ప్రాతిపదికగా ఉన్న అనేక ప్రయోజనాలను వారు పొందలేకపోయారు. ఇప్పుడు రేవంత్ సర్కారు కూడా అదే రకమైన పోకడపోతే ప్రజల్లో అసంతృప్తి పెరగటం ఖాయం. కేసీఆర్ జమానాతో పోలిస్తే రాష్ట్రంలో ప్రజాస్వామిక వాతావరణం, ఆందోళనలు చేసుకునే హక్కు, ప్రజా ప్రతినిధులను, ఇంకా చెప్పాలంటే సాక్షాత్తూ ముఖ్యమంత్రినే కలిసేందుకు అపాయింట్మెంట్లు దొరకటం హర్షించదగ్గ విషయాలే. కానీ ప్రజా ప్రతినిధులను కలిసినంత ఈజీగా ప్రజల సమస్యలకు పరిష్కారాలు దొరక్కపోవటమే ఇబ్బంది కలిగిస్తోంది. ఇప్పటికిప్పుడు కాంగ్రెస్ కుర్చీని లాక్కుని, ఆ సీటు మీద తాను కూర్చోవాలన్నట్టు వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ చెప్పినంత తీవ్ర స్థాయిలో కాకపోయినా అనేకానేక సమస్యలు రాష్ట్రంలో పేరుకుపోయాయి. గురుకులాల్లోని టీచర్లకు రెండు నెలలుగా వేతనాలు రాకపోవటం, పిల్లలకు నాణ్యమైన, పౌష్టికాహారం అందక పోవటం, మహిళల ఉచిత ప్రయాణానికి బస్సులు సరిపోక పోవటం, ఆస్పత్రుల్లో వైద్యులకు సరైన భద్రత లేకపోవటం, బదిలీల్లో సీనియర్లను జిల్లాలకు పంపించటం, అక్కడ సరైన మౌలిక వసతులు, సదుపాయాలు లేకపోవటం, 33 జీవో వల్ల వైద్య కళాశాలల్లో అడ్మిషన్లలో జాప్యం జరగటం వీటిలో ముఖ్యమైనవి. ఇవిగాకుండా రైతు రుణమాఫీ అసంపూర్ణం, రైతు భరోసా ఇంత వరకూ ఇవ్వకపోవటం, ఎన్నికల్లో హామీనిచ్చిన విధంగా సామాజిక పింఛన్లను పెంచకపోవటం, వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం ముచ్చటే లేకపోవటం కూడా రేవంత్ సర్కార్ను అప్రదిష్ట పాల్జేస్తున్నాయి. ఇవన్నీ పేదలు, రైతులకు సంబంధించిన కీలకాంశాలు.. వారి సంక్షేమానికి చెందిన విషయాలు. ఆయా పథకాలు, కార్యక్రమాలను విస్మరిస్తే ఇబ్బందులు తప్పవనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తెరిగితే దానికే మంచిది.